RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 174 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం,జనవరి,1,2026 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 174 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday,January,1,2026 | PAGES : 8 RS : 4 /- |

## ఇండోర్ లో డయేరియా కలకలం..

### ఏడుగురు మృతి, 100 మందికి పైగా ఆస్పత్రిపాలు




**లక్నో,డిసెంబర్,31:**మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో డయేరియా కలకలం రేపుతోంది. కొద్దిరోజులుగా నగరంలోని భగీరథ్ పుర ప్రాంతంలో కలుషిత నీరు తాగడంతో అతిసార వ్యాధి ప్రబలింది. ఫలితంగా ఏడుగురు మరణించగా.. 100 మందికి పైగా ఆస్పత్రి పాలైనట్లు ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ వెల్లడించారు. మరణించిన వారిలో ముగ్గురిని నందలాల్ పాల్ (70), ఊర్మిళా యాదవ్ (60), తారా కోరి (65)లుగా గుర్తించా మన్నారు. మరో నలుగురి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.
వీరంతా విరేచనాల కారణంగా మరణించినట్లు వైద్యులు చెబుతున్నారు. డయేరియా ప్రబలుతున్నా ఎలాంటి చర్యలు చేపట్టని అధికారులపై చర్యలు తీసుకుంటా మని మేయర్ తెలిపారు. ప్రస్తుతం మోహన్ యాదవ్ పరిపాలన పౌర సంస్థ నుంచి ఒక జోనల్ అధికారిని, భగీరథ్ పురలో ఒక అసిస్టెంట్ ఇం జనీర్ ను సస్పెండ్ చేశారు. కాగా.. ఇండోర్ లో డయేరియా మరణాలపై సీఎం మోహన్ యాదవ్ దిగ్ర్భాంతి చెందారు. రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితుల వైద్యం ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అరబిందో ఆస్పత్రిలో రోగుల కోసం 100 అదనపు బెడ్లను కేటాయించింది.

## ఆ విషయంలో వెనుకబడిపోయాం

### సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై మంత్రి పొంగులేటి హాట్ కామెంట్స్ చేశారు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**2025 సంత్సరంలో తీపితో పాటు కొద్దిగా చేదు, వగరును రుచి చూశామని రాబోయే 2026 సంవత్సరంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలంతా సంతోషాన్నే చూడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా పాలేరులో నూతనంగా గెలిచిన సర్పంచ్?లు వార్డు మెంబర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు కాంగ్రెస్ రెబల్స్ గెలుపొందారని అన్నారు.



## మేడిగడ్డ పునరుద్ధరణ పనులకు మేం సిద్ధం :ఎల్అండ్‌టీ

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**
తెలంగాణ ప్రభుత్వ నోటీసులపై ఎల్ అండ్ టీ సంస్థ స్పందించింది. మేడిగడ్డ పునరుద్ధరణ పనులు చేపట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పింది. డిఫెక్ట్ లయబులిటీ పిరియడ్ లోనే మేడిగడ్డ కుంగిందని, మరమ్మత్తులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం డెడ్ లైన్ లేఖ రాసిన సంగతి తెలిసిందే. పెండింగ్ బకాయిలతో సంబంధం లేకుండా పునరుద్ధరణ పనులు చేయాలని సంస్థకు ప్రభుత్వం వార్నింగ్ ఇచ్చింది. దీంతో పునరుద్ధరణ పనులు చేపడతామని, పెండింగ్ బకాయిల్ని క్లియర్ చేయాలని మరోసారి ఎల్అండ్‌టీ స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించగా ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయింది. ప్రాజెక్టును 2019లో నిర్మించగా అదే ఏడాది వరదల కారణంగా కుంగిపోయింది. తరవాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంది. వెంటనే కేంద్ర సంస్థలతో విచారణకు ఆదేశించింది.

## రెండు హైవే ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ,డిసెంబర్,31::** కేంద్ర క్యాబినెట్ బుధవారంపలు కీలక నిరయాలు తీసుకుంది. రూ.20, 668 కోట్ల రూపాయలతో రెండు హైవేల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. నాసిక్ సోలాపూర్ హై స్పీడ్ కారిడార్ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. 19,142 కోట్ల రూపాయలతో 374 కిలోమీటర్ల సూరత్ చెన్నై హై స్పీడ్ కారిడార్ నిర్మా ణం జరగనుంది. చెన్నై సూరత్ హై కారిడా నిర్మాణంతో 45 శాతం ప్రయాణ సమయం తగ్గనుంది. 31 గంటల నుంచి 17 గంటల్లో గమ్య స్థానానికి చేరుకునే అవకాశం ఉంది. చెన్నై సూరత్ కారిడార్ నిర్మాణంలో భాగంగా కర్నూల్ కడప మీదుగా జాతీయ రహదారి వెళ్లనుంది. చెన్నై పోర్టు, హజీరా పోర్టుకు కనెక్టివిటీ పెరుగనుంది. కొప్పర్తి, ఓర్వకల్ పారిశ్రామిక ఇండస్ట్రియల్ కారిడార్లకు హై స్పీడ్ నెట్‌వర్క్ ఉపయోగపడ నుంది. రెండేళ్లలో రోడ్డు నిర్మాణం పూర్తికానుంది. ఒడిశాలోని జాతీయ రహదారి 326 వెడల్పు, బలోపేతం కోసం రూ.1526 కోట్ల కేటాయిం పునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కాగా, 2024 జూన్ నుంచి రైల్వే, హైవే, మెట్రో, వివిధ మౌలిక వసతుల ప్రాజెక్టులకు భారీ ఎత్తున నిధుల ను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. 12.6 లక్షల రూపాయల నిధులను కేబినెట్ కేటాయించింది. 43 రైల్వే ప్రాజెక్టుల కోసం 1,52,583 కోట్ల రూపాయల ను కేటాయించింది. 24 జాతీయ రహదారుల నిర్మా ణానికి 2, 18,312 కోట్ల రూపాయలు కేటాయించింది.

## హనుమకొండలో రెచ్చిపోయిన అల్లరిమూక..

### ఒకరి పరిస్థితి విషమం




**వరంగల్,తెలంగాణ దిశ :**అల్లరిమూక రెచ్చిపోయింది. అర్ధరాత్రి విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న వ్యక్తిపై అల్లరిమూక ఆకారణంగా దాడి చేసింది. ఈ ఘటనలో బాధితుడు స్పృహ కోల్పోయాడు. ప్రస్తుతం అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన హనుమకొండలో చోటు చేసుకుంది. డిసెంబర్ 23వ తేదీ అర్ధరాత్రి శ్యామ్ అనే వ్యక్తి విధులు ముగించుకుని ఇంటికి వెళు తున్నాడు. అల్లరిమూక అతడిని అడ్డుకుని మూకుమ్మడిగా విచక్షణ రహితంగా దాడి చేసింది.ఈ దాడిలోఅతడు స్పృహ కోల్పోయి..కింద పడిపోయాడు. అనం తరం అల్లరిమూక అక్కడి నుంచి పరారైంది.స్థానికులు వెంటనే స్ప ందించి.. అతడిని ఆసుపత్రికి తరలించారు. బాధితుడు భార్య మీనా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందరరేగా దాడి చేసిన ప్రాంతంలోని సీసీ కెమెరాలను పోలీసులను పరిశీలించారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తులు.. సంపతీ రాహుల్, వర్షిత్, పున్నం చందు, అన్వేష్, ప్రణయ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు.

## బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు సర్వనాశనం: ఉత్తమ్

**హైదరాబాద్,డిసెంబర్,31:**పోలవరం-నల్లమలసాగర్ ప్రి ఫీజిబులిటీ రిపోర్ట్ కు సీడబ్ల్యూసీ ఆమోదించిందంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యా ఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పోలవరం-నల్లమలసాగర్ ప్రి ఫీజిబులిటీ రిపోర్ట్ కు సీడ బ్ల్యూసీ ఇంకా ఆమోదించలేదన్నారు. హరీశ్‌రావు ఏదో లేఖ చూపించి దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ నీటి హక్కు లను కాపాడు తున్నామన్నారు. ఇవాళ ఓ న్యూస్ చానల్ తో మాట్లాడిన మంత్రి బనకచర్లను అడ్డుకునేందుకు కేంద్రా నికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేశామని తెలంగాణ నీటి హక్కుల ను ఏపీకి తాకట్టు పెట్టింది కేసీఆరేనన్నారు.



## ఉత్తరాఖండ్‌లో ఢీకొన్న రెండు లోకో రైళ్లు..



ఉత్తరాఖండ్, డిసెంబర్ 31: ఇటీవకాలంలో తరచూ ఏదో ఒక ప్రాంతంలో రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం ఎర్నాకుళం ట్రైన్ లో అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఒకరు సజీవ దహనం కాగా.. పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. తాజాగా ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. విషుగఢ్- పిపల్కోటి జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగంలో రెండు లోకో రైళ్లు ఢీకొనగా.. ఈ ఘటనలో 70 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదం పై సమాచారం అందుకున్న అధికారులు.. వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. 9:30 గంటలకు అక్కడ విధులు నిర్వహించే వారు.. షిఫ్ట్ మారే సమయంలో ఈ ప్రమాదం జరిగిందని చమోలీ జిల్లా కలెక్టర్ గౌరవ్ కుమార్ పేర్కొన్నారు. సొరంగం లోపలికి కార్మికులను, అధికారులను తీసుకెళ్తున్న లోకో ట్రైన్.. అదే సమయంలో పరికరాలను తీసుకెళ్తున్న మరో లోకో ట్రైను ఢీకొట్టినట్లు అధికారులు వెల్లడించారు.

## తాగి బండి నడిపారో.. వెళ్లేది ఇంటికి కాదు.. జైలుకే..!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**న్యూ ఇయర్ వేడుకలను ఎలాంటి అపశృతి లేకుండా, శాంతియుతంగా నిర్వహించేందుకు హైదరాబాద్ పోలీసులు భారీ స్థాయిలో చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా ఎన్టీవీతో హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ కీలక వివరాలు వెల్లడించారు. జంటనగరల వ్యాప్తంగా ఈ రోజు రాత్రి మొత్తం 100 డ్రంక్ అండ్ డ్రైవ్ టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాగి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని, ఇతరులకు ఇబ్బందులు కలిగించకూడదని డీసీపీ సూచించారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నగరంలోని ఫ్లైఓవర్ల ను మూసివేస్తామని ప్రకటించారు. అలాగే ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్‌పై వాహనాలకు అనుమతి లేదని, కేవలం నెక్లెస్ రోడ్డుపైనే వాహనాలను అనుమతిస్తామని స్పష్టం చేశారు. న్యూ ఇయర్ ఈవెంట్లు నిర్వహించే ఆర్గనైజర్లు రోడ్లపై వాహనాలు పార్క్ చేయకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ట్రాఫిక్ పోలీసులు ఆదేశించారు.

అధికారులకు, పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు...

2026

నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ఎడిటర్

# రోడ్డు ప్రమాద బాధితులకు గంటలోపు వైద్య సహాయం అందించాలి



## - జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ దిశ)** :రోడ్డు ప్రమాద బాధితులను మొదటి గంటలోపు (గోల్డెన్ అవర్) వైద్య సహాయం అందిస్తే, ప్రస్తుత రోడ్డు ప్రమాద మరణాలు చాలా వరకు తగ్గుతాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ మిని మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశానికి రోడ్డు సేఫ్టి డిసిపి మనోహర్ తో కలిసి అదనపు కలెక్టరు హాజరైనారు. జిల్లాలోని సమస్యాత్మకమైన, మరమ్మత్తులు అవసరమైన రోడ్ల వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అదనపు కలెక్టరు తెలుసుకున్నారు. ఈ సందరరేగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులకు మొదటి గంటలోపు (గోల్డెన్ అవర్) వైద్య సహాయం అందిస్తే, రోడ్డు ప్రమాద మరణాలు చాలా వరకు తగ్గుతాయని అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని మొదటి గంటలో ఆసుపత్రికి చేర్చిన వారికి 25 వేల నగదు బహుమతితోపాటు (రాహ్ వీర్) ప్రశంసాపత్రాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. గత సమావేశంలోని సమస్యలను ఎంత వరకు పరిష్కరించారు. ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నవి అని




సంబంధిత అధికారులను, మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట ఎలక్ట్రిక్ పోల్స్ ను షిఫ్ట్ చేసిరోడ్డు విస్తీర?ం పెంచాలని, రోడ్డు ఇరు వైపుల ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు ఆదేశించారు.జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి అక్కడ అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్ల పై వర్షం నీరు నిలువకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల పై ఎక్కువ ప్యాచ్ వర్క్స్ చేయకుండా అవసరమైన మేరకు కొత్త రోడ్లను నిర్మించాలని తెలిపారు. రోడ్ సేఫ్టి డిసిపి మనోహర్ మాట్లాడతూ రోడ్డు ప్రమాద బాధితులకు 7 రోజుల వరకు నగదు రహిత ఉచిత వైద్య చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో గోల్డెన్ అవర్ లో చికిత్స అందించి బాధితుల ప్రాణాలు కాపాడటమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ అంశాల పై ప్రజలలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆర్.టి.ఎ కమిటి సభ్యులు జయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాల పై ప్రజలకు అవగహన కల్పించాలని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. హాకీంపేట, తూంకుంటలో బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బిఈఈ శ్రీనివాస మూర్తి, పోలీస్, ట్రాఫిక్ అధికారులు, నేషనల్ హై వే, వైద్య, విద్యా, టిజిఆర్టిసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నగర్ హనుమాన్ టెంపుల్ వార్షికోత్సవ వేడుకలు



**ఉప్పల్, డిసెంబర్ 31, (తెలంగాణ దిశ)** :ఉప్పల్ డివిజన్ గణేష్ నగర్ కాలనీ హనుమాన్ టెంపుల్ 20వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఇన్ స్పెక్టర్ కె. భాస్కర్, సబ్ ఇన్ స్పెక్టర్లు చిరంజీవి, మధు, ఇతర పోలీస్ సిబ్బంది ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్, టిఆర్ఎస్ నాయకులు లేతగుల రఘుపతి రెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, హనుమంతు, రాజు, అరటికాయల వంశీ, బిజెపి నాయకులు సింగారం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపిల్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

## - కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 31, (తెలంగాణ దిశ)** :కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాకు చిరాక్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఐ మాస్టర్ ఆపిల్ సర్వీస్ సెంటర్ ను కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐ మాస్టర్ ఆపిల్ సర్వీస్ సెంటర్ యాజమాన్యం హరీష్ హష్మీకి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని శాఖలుగా విస్తరించి, వ్యాపారాభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా, భాస్కర్ ముదిరాజ్, హరీష్ రావు, ఉమర్, సమీర్ లాలా, అతిఫ్, మధు, హరీష్, శ్రీకాంత్, భరత్, వెంకటేష్, నిఖిల్, శ్రీనివాస్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 55 లక్షల వ్యయంతో యూజీడీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 31 (తెలంగాణ దిశ)** :శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రోలింగ్ మెడోస్ కాలనీ లో రూ.55 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జలమండలి అధికారులతో కలిసి పిఏసి చైర్మన్ ఆరికపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళు తున్నామని అన్నారు. ఇందులో భాగంగా పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు కార్పొరేటర్లు, మా ద ృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో రోలింగ్ కాలనీలో రూ. 54 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. అత్యవసరమున్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామన్నారు.

ఏ చిన్న సమస్య అయిన తన ద ృష్టికి గాని, కార్పొరేటర్ ద ృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతూ సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే ప్రథమ లక్ష్యమని గాంధీ తెలిపారు. రోలింగ్ మెడోస్ కాలనీ లో గల ఎన్నో ఏండ్ల సమస్య తీరుతుందని, నిత్యం పొంగు తుండటం వలన కాలనీ వాసులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీటిని ద ృష్టిలో పెట్టుకొని ఈ రోజు యుజీడీ పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అదే విధంగాప్రతి కాలనీలో స్వఛమైన మంచినీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ వాసులకు ప్రజలకు, స్వఛమైన మంచినీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ ఆర్ క ృష?, డీజిఎం శరత్ రెడ్డి, మేనేజర్ సందీప్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, రోలింగ్ మీడోస్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి కుమార్, జనరల్ సెక్రటరీ కేశవ రావు, వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, వెంకట్, వెంకట్ రెడ్డి, సెంట్రల్ పార్క్ ఫేస్ 2 జనరల్ సెక్రటరీ వేణు, అరుణ, మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, శిల్ప వ్యాలీ జనరల్ సెక్రటరీ భవాని, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీకర్, విషు?, గోపికాంత్, శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రెసిడెంట్ ఫణిందర్, మల్లేష్, పవన్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ పాస్టర్లకు దుస్తుల పంపిణీ

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఏఎస్ రావునగర్, డిసెంబర్ 31, (తెలంగాణ దిశ) :క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఏఎస్ రావు నగర్ లోని ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో క్రైస్తవ పాస్టర్లకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డితో కలిసి దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా క్రైస్తవులకు నూతన సంవత్సర 2026 శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సందరరేగా సొంత నిధులతో ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా ఈ సంవత్సరం కూడా చర్చిల పాస్టర్లకు క్రిస్మస్ కానుక రూపంలో దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ సేవలో ముందుండే పాస్టర్లు ప్రజల మధ్య ఐక్యత, సౌభ్రాత ృత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తాను ముందుకు వెళ్తున్నానని ఆయన అన్నారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, క్రైస్తవ సంఘ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను ఏర్పర్చుకొని ప్రణాళిక బద్ధంగా సాధించాలి

## - జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ దిశ)** :నూతన సంవత్సరంలో లక్ష్యాలను ఏర్పర్చుకొని ప్రణాళికాబద్ధంగా వాటిని సాధించేలా ముందుకు సాగాలని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సుఖసంతోషాలతో విలసిల్లాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. ఈ సంవత్స రంలో ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ప్రణాళికా బద్ధంగా వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం 2026 లో ప్రజలు కొత్త ఆలోచనలు, సరికొత్త నిర?యాలు, మంచి ఆశయాలతో ముందు కెళ్ళాలని సూచించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితానికి వారి శ్రేయస్సుతో పాటు ఆనందాన్ని తీసుకువస్తుందని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత ఉన్నత ఆశయాలను ఏర్పర్చుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ కొత్త సంవత్సర వేడుకలను సంయమనంతో జరుపు కోవాల్సిందిగా కలెక్టర్ కోరారు. జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసం తోషాలతో ఉండాలని అభిలషించారు. కొత్త ఏడాదిలో ఎల్లవేళలా అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

# నూతన విద్యా విధానంలో టి-సాట్ భాగస్వామం

## - మంత్రి శ్రీధర్ బాబును కోరిన సీఈవో వేణుగోపాల్ రెడ్డి




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 31, (తెలంగాణ దిశ)** :తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే 'నూతన విద్యా విధానం' లో టి-సాట్ నెట్వర్క్ ను భాగస్వామిని చేసే విధంగా చూడాలని ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్ బాబును బుధవారం కలిసి 'నూతన విద్యావిధానంలో టి-సాట్ భాగస్వామ్యం' పేరుతో టి-సాట్ రూపొందించిన విధి విధానాల ప్రణాళిక డాక్యుమెంట్ ను సీఈవో అందచేశారు. విద్యా శాఖకు సంబంధించి ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యతో పాటు యూనివర్సిటీ స్థాయిలోనూ టి-సాట్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి మంత్రికి తెలిపారు. విద్యా ఛానళ్ల ప్రసారాల్లో 39 వేల వీడియోలు కలిగి 140 మిలియన్ వ్యూస్ తో దేశంలోనే టి-సాట్ మొదటి స్థానంలో నిలిచి, తెలంగాణలోని సుమారు 80 శాతం చదువరులకు వివిధ రకాల కార్యక్రమాలతో చేరువైందని వివరించారు. ఆధునిక సమాజంలో పూర్తిగా డిజిటల్ మీదే విద్యా వ్యవస్థ ఆదారపడే అవకాశాలున్నందున భవిష్యత్ ను ఆలోచించి టి-సాట్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని వేణుగోపాల్ రెడ్డి మంత్రికి వివరించారు. ఇటీవలి కాలంలో 'ఆన్యువల్ స్టూడెంట్ కాంపిటషన్స్-2025' పేరుతో టి-సాట్ నిర్వహించిన పోటీలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధికార యంత్రాంగాన్ని భాగస్వాములను చేయడమే అందుకు ఉదాహారణ అని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించబోయే నూతన విద్యా విధానంలో టి-సాట్ ను సైతం భాగస్వామిని చేస్తే డిజిటల్ కంటెంట్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి టి-సాట్ డిజిటల్ సహకారాన్ని అందించడానికి సిద్దంగా ఉందన్నారు. ఈ సందరరేగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటి శాఖ పరిధిలో ఉన్న టి-సాట్ నూతన విద్యావిధాన రూపకల్పనంలో భాగస్వామిని చేసేలా చూడాలని కోరారు. మంత్రిని కలిసిన సందరరేగా సీఈవో వేణుగోపాల్ రెడ్డి వెంట టి-సాట్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాదిక్ ఉన్నారు.

# నూతన సంవత్సరం సంధర్భంగా ముస్తాబైన శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం





**కీసర, డిసెంబర్ 31, (తెలంగాణ దిశ)** :నూతన సంవత్సర సందరరేగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ముస్తాబైంది. ప్రతి ఏటా ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు వేలాదిగా స్వామివారిని దర్శించుకుంటారు. ఈసారి సైతం భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్న ద ృష్ట్యా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, చలువ పందిరిలు, ప్రసాద వితరణ, పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. స్వామివారికి ఉదయం నుండే పంచామ ృత నవ కళాశాభిషేకం, వివిధ రకాల పుష్పాలతో అర్చనలు జరుగుతాయని ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ తెలిపారు.

# సంపాదకీయం

## నో కింగ్స్ ఉద్యమం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనపై ఏడాది తిరగకుండానే అమెరికాన్లు తిరుగుబాటు షురూ చేశారు. 2025, జనవరి 20న ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. మొదటి రోజు నుంచే సంచలన నిర్ణయాలు. అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్లు జారీ చేస్తూ అందరిలో భయం సృష్టించారు. రోజురోజుకూ తన పరిధిని మించి నిర్ణయాలతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు నిత్యం భయపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా వ్యతిరేక శక్తులు పెరుగుతున్నాయి. తన నిర్ణయమే ఫైనల్ అన్నట్లు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇదే తరుణంలో ట్రంప్ వేధింపులతో విసిగిపోయిన అమెరికన్లు ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉద్యమం మొదలు పెట్టారు. అక్టోబర్ 18న అమెరికా అంతటా, అలాగే మిత్ర దేశాల్లోనూ 'నో కింగ్స్' పేరుతో భారీ నిరసనలు జరిగాయి. ఇది కేవలం రాజకీయ కార్యక్రమం కాదు.. రాజ్యాధికారానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఉద్యమంగా నిరసనకారులు పేర్కొంటున్నారు. దాదాపు 2,700 నగరాల్లో ఆందోళనలు జరగడం అమెరికా అధ్యక్షుడిపై వ్యతిరేకతకు అద్దం పడుతోంది. ఇందులో సుమారు 70 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. ఈ ఉద్యమానికి ప్రేరణ.. 2016లో ప్రారంభమైన 'ఇండివైజబుల్' అనే సంస్థ నుండి వచ్చింది, ఇది మొదట ట్రంప్ అనుసరించే విధానాలకు వ్యతిరేకంగా ఏర్పడింది. ఇప్పుడు, వేలాది సంస్థలు కలిసి ఈ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తున్నాయి. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్, టీచర్స్ ఫెడరేషన్, మూవ్ ఆన్ వంటి సంస్థలు ఇందుకు తోడ్పడుతున్నాయి. తాజాగా ఉద్యమకారులు.. ఒక కొత్త సూత్రాన్ని ప్రవేశపెట్టారు. దేశంలో కనీసం 3.5 శాతం ప్రజలు స్థిరంగా వీధుల్లోకి దిగితే ప్రభుత్వం మారే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇది ఎరికా చెనోవెత్, మారియా స్టీఫెన్ వంటి రాజకీయ శాస్త్రవేత్తల పరిశోధన ఆధారంగా రూపొందించారు. ఈ సిద్ధాంతం ఉద్యమానికి శాస్త్రీయ చట్టబద్ధతను ఇచ్చినా, దానికీ పరిమితులు ఉన్నట్టు నిపుణులు కూడా సూచిస్తున్నారు. ప్రజలు, స్వతంత్ర సంస్థలు ట్రంప్‌పై అనేక ఆరోపణలు చేస్తున్నారు. పాలనా తీరుపై అభ్యంతరాలు చెబుతున్నారు. వలసదారుల నిర్బంధం, బహిష్కరణను వ్యతిరేకిస్తున్నారు. రాజ్యాంగ సంస్థలపై ఆధిపత్యం చెలాయించడాన్ని నిరసిస్తున్నారు. నేషనల్ గార్డ్స్‌ను నగరాలకు నియమించడాన్ని తప్పు పడుతున్నారు. ప్రజా ధనాన్ని తన సొంత అవసరాలకు వాడుకోవడంపై మండిపడుతున్నారు. కోర్టుల తీర్పులను లెక్కచేయకపోవడంపైనా జనాగ్రహం పెల్లుబిగుస్తోంది. పెట్టుబడిదారుల అనుకూల ఆర్థిక విధానాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉన్నట్లు అమెరికన్లు భావిస్తున్నారు. ఈ చర్యల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ కుదేలవడంతోపాటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వినియోగదారులపై విపరీమైన భారం పడుతోంఇక నిరసనలపై ట్రంప్ స్పందిస్తూ.. 'వాళ్లు నన్ను రాజు అంటున్నారు, కానీ నేను కాను' అని ట్రంప్ వ్యాఖ్యానించినప్పటికీ, ఆయన స్వయంగా షేర్ చేసిన ఏఐ వీడియో ప్రపంచవ్యాప్తంగా విమర్శలకు దారితీసింది. ఆ వీడియోలో ఆయనను రాజుగా చూపిస్తూ నిరసనకారులపై దూషణ చేయడంపై జనం మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వీడియో ద్వారా అధ్యక్షుడి భాషను కాకుండా, అహంకారంగా ప్రజలు భావిస్తున్నారు. ట్రంప్ పెట్టిన ప్రారంభ హెచ్చరిక రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై సైకాలజికల్ ప్రెజర్ సృష్టించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్‌కు అత్యాధునిక దాడి సామర్థ్యమున్న క్షిపణులు అందిస్తామని చెప్పడం ద్వారా అమెరికా మళ్లీ విధేయత చూపించే ప్రయత్నం చేసింది. అయితే ఆ ప్రకటన తర్వాత మాస్కో నుంచి తీవ్రమైన హెచ్చరికలు వచ్చాయి. "ఉక్రెయిన్కు క్షిపణులు ఇస్తే, రష్యా?అమెరికా సంబంధాలకు తిరిగిపోని నష్టం జరుగుతుంది" అని పుతిన్ స్పష్టంగా వార్నింగ్ ఇచ్చాడు. దెబ్బకు ట్రంప్ వెనక్కు తగ్గారు. ఓవల్ ఆఫీసులో ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ?కతో సమావేశమైతో మహాక్ క్షిపణుల అంశంపై మాట్లాడారు. జెలెన్స్కీ?క, "అవి లభిస్తే పుతిన్ శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకుంటాడు" అని అభిప్రాయపడ్డారని అమెరికా మీడియా పేర్కొంది. కానీ ట్రంప్ మాత్రం "ప్రస్తుత సమయంలో అమెరికా నిల్వలను తగ్గించలేను. నా ప్రాధాన్యం యుద్ధాన్ని ముగించడం" అని స్పష్టంగా చెప్పారని సమాచారం. ఈ అభిప్రాయం ఆయన కొత్త విధానంగా భావిస్తున్నారు. పుతిన్‌తో జరిగిన ఇటీవల భేటీ కూడా ఈ మార్పుకు కారణమని వాస్తవాలు సూచిస్తున్నాయి. ట్రంప్, రష్యా సహకారం లేకుండా ఉక్రెయిన్ శాంతి సాధ్యం కాదనే నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే ఆయుధాలు పంపడంపై కాకుండా శాంతి చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దీని వెనుక మరో అంశం కూడా ఉంది. అమెరికా అంతర్గత రాజకీయ ఒత్తిడి. కాంగ్రెస్‌లో కొందరు సెనేటర్లు యుక్రెయిన్‌కు ఆయుధాలు పంపడాన్ని వ్యతిరేకిస్తున్నారు. దీంతో ట్రంప్ నిర్ణయానికి రాజకీయ మద్దతు కూడా లభిస్తోంది. ట్రంప్ పదే పదే మాట మార్చుతున్నారని విమర్శలు వస్తున్నా, ఆయనకు ఇది ఒక ప్రతిస్పందనాత్మక దౌత్యతంత్రం కావచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. హెచ్చరికల ద్వారా రష్యాను భయపెట్టే ప్రయత్నం చేస్తూ, చివర్లో వెనక్కు తగ్గడం ద్వారా శాంతి ఆదిపత్యం చూపే వ్యూహం అవుతుందేమో అన్న అభిప్రాయం కూడా ఉంది. అయితే ఈ యూటర్న్ ఆయన విశ్వసనీయతకు దెబ్బతీస్తోంది. ప్రపంచ నేతగా సామరస్యానికి బదులు అయోమయం సృష్టిస్తున్నారనే విమర్శలు పెరుగుతున్నాయి. 'నో కింగ్స్' ఉద్యమం ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది.. వ్యక్తి పూజను వీడి.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారు. ప్రస్తుతం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అమెరికా విభజన దశను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో ప్రజల నిరసన శక్తి తక్షణ ప్రభావం చూపకపోయినా, ఇది ట్రంప్ సామ్రాజ్యాన్ని కూల్చి ఒక చారిత్రాత్మక మలుపు కావచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

# వికలాంగుల జీవనోపాధి హక్కుపై దాడి చేసే

# విబి జి రామ్ జి బిల్లు రద్దు చేయాలి



**ఏఎస్ రావునగర్,డిసెంబర్ 31, (తెలంగాణ దిశ)** :వికలాంగుల జీవనోపాధిహక్కుపై దాడి చేసే విబి జి రామ్ జి బిల్లు రద్దు చేయాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఈసీఐఎల్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. బిల్లు పత్రాలను దగ్ధం చేసారు. ఈ సందరరేగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ – రోజ్‌గార్, ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు, 2025 (విబి జి రామ్ జి బిల్లు) వికలాంగుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. కేంద్రం తీసుకువచ్చిన బిల్లు రద్దు అయ్యే వరకు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి కె. నాగలక్ష్మి, జిల్లా అధ్యక్షుడు కె. చంద్రమోహన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగులకు 150 పని రోజులను కల్పించేందుకు ఉపాధి హామీ పథకం వచ్చిందని అన్నారు. దేశ వ్యాప్తంగా 2023–24 ఆర్థిక సంవత్సరంలో 6,38,088 మంది వికలాంగులకు ఈ పథకం కింద ఉపాధి కల్పించబడిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన బిల్లు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని వికలాంగ కార్మికులకు జీవనోపాధిని మరింతగా కోల్పోయేలా చేస్తుందని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర?యం వికలాంగులను తీవ్రమైన పేదరికంలోకి నేడుతుందని అన్నారు. నరేగా ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల కేటాయింపు 90:10 గా ఉందని, కొత్త బిల్లు ప్రకారం 60:40 శాతంగా నిధులు కేటాయించి ఖర్చు చేయాలని పేర్కొనడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర?యం రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపేదిగా ఉందని అన్నారు. కొత్త చట్టం ప్రకారం వికలాంగులకు పని దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అవేదన వ్యక్తంచేశారు. చట్ట బద్ధంగా పని కల్పించాలని చట్టం ఉన్నప్పుడే వికలాం గులకు నిధుల కొరత, పని నిరాకరణ, డిజిటల్ హాజరు వ్యవస్థలు, పని ప్రదేశాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం వలన వికలాంగులలో పని చేసే వారి సంఖ్య తీవ్రంగా తగ్గిందని అన్నారు. ఈ బిల్లు 125 రోజుల పనిని అందిస్తుందనే వాదన పూర్తిగా తప్పుదారి పట్టించేదిగా ఉందని అన్నారు. ఉద్దేశ పూర్వక నిధుల కొరత కారణంగా సగటునఉపాధి 50 రోజుల కంటే తక్కువగా ఉందని అన్నారు. వికలాంగులను ఉపాధికి అర్హులైన కార్మికులుగా, సామర్థ్యం ప్రకారం పని చేయడానికి, జీవనోపాధి రక్షణకు చట్టబద్ధంగా గుర్తిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విబి జి రామ్ జి బిల్లు వికలాంగుల హక్కును బలహీనపరుస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని వికలాంగుల జీవనోపాధి, గౌరవం మరియు మనుగడకు ముప్పు కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం సూర్తికి భిన్నంగా విబి– జి రామ్ జి బిల్లు ఉందని అన్నారు. కొత్త చట్టం ప్రకారం జాబ్ కార్డ్స్ జారీ చేయడం, పని హక్కుగా ఉపాధి వంటి అంశాల వలన రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర?యం వలన వికలాంగులకు అందుబాటులో ఉండే పని దొరికే అవకాశం లేకుండా పోతుందని అన్నారు. ఉపాధి హామీ పథకం సంక్షేమ పథకం కాదని, దేశంలో సామాజిక న్యాయాన్ని చట్ట బద్ధంగా అమలు చేసిన ఒక చట్టమనే విషయాన్నీ కేంద్ర ప్రభుత్వం గమనించాలని అన్నారు. కొత్త చట్టంలో పని హక్కుకు వ్యతిరేకంగా ఉన్న అంశాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బాలయ్య, షైన్ బేగం, కోటయ్య, శివ, అనిల్, నాయకులు, మున్నీ, రవీంద్ర, చంద్ర శేఖర్, జానీ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర హైస్కూల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ







**మల్లాపూర్, డిసెంబర్ 31, (తెలంగాణ దిశ)** :మల్లాపూర్ డివిజన్ భవాని నగర్ కాలనీ లోని సహస్ర హైస్కూల్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా విద్యార్థులకు, స్కూల్ యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ సందీప్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకోవాలి



**ఉప్పల్, డిసెంబర్ 31, (తెలంగాణ దిశ)** :నూతన సంవత్సర వేడుకల సందరరేగా మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడపకూడదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకోవాలని, కానీ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయాలు, ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించి తమ కుటుంబాల భద్రతను ద ృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. పోలీసు శాఖ చేపట్టే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలకు ప్రజలు సహకరించాలని కోరారు.
చట్టాన్ని గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. అవసరమైతే క్యాబ్‌లు, ఆటోలు లేదా కుటుంబ సభ్యుల సహాయంతో సురక్షితంగా ఇంటికి చేరాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రవర్తించి, ప్రమాదాల్లేని సురక్షిత నూతన సంవత్సరాన్ని స్వాగతించాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.

# మారిపోనున్న హైదరాబాద్ రూపురేఖలు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** మొన్నటి వరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిందన్నారు.. కొత్త ప్రాజెక్టులు ఏవీ రాడం లేదన్నారు. ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పడిపోయిందని వెల్లడించారు. హైడ్రా కారణంగా విశ్వనగరం ఇమేజ్ డ్యామేజ్ అవుతోందని పేర్కొన్నారు. కానీ, కాస్త ఓపిక పట్టారు. దీంతో హైదరాబాద్ నగరం రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ పుంజుకుంది. విక్రయాల రేటు స్వల్పంగా పెరిగినా, నిర్మాణ అనుమతుల సంఖ్య చూస్తే మార్కెట్‌పై భారీ నమ్మకం పెరుగుతోం దని స్పష్టమవుతోంది. 2025 తొలి అర్ధభాగంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) మొత్తం 922లేఅవుట్‌లు, ఆకాశహర్మాల ప్రాజెక్టులకు అనుమతులు మ ంజూరు చేసింది. ఇదే వేగం కొనసాగితే, సంవత్సరం చివరి నాటికి అది 1,800కు పైగా చేరే అవకాశం ఉందని నగర ప్రణాళికా అధికారుల అంచనా. ఈ అప్రూవల్స్ ప్రధానంగా సమతుల్యంగా విస్తరిన ప్రాంతాలకు కేంద్రీకృతమవుతున్నాయి. ఐటీ కారిడార్ (గచ్చిబౌలి, నానకరాంగుడా, కోండాపూర్), శంషాబాద్, మెడ్చల్, శంకరపల్లి, ఘట్‌కేసర్ వంటి పరిసర ప్రాంతాలు.
హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్–2, ఔటర్ రింగ్ రోడ్ అప్‌గ్రేడ్‌లు, రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణం వంటి పెద్ద ప్రాజెక్టులు రియల్ ఎస్టేట్ వేగాన్ని పెంచుతున్నాయి. వీటితో పాటు "ట్రిపుల్ ఆర్ ప్రాజెక్ట్"లు, కొత్త ఇండస్ట్రియల్ కారిడార్‌లు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలు కూడా రియల్ ఎస్టేట్ వృద్ధికి బలమైన నేపథ్యాన్ని అందిస్తున్నాయి. సమగ్ర ప్రణాళిక, వేగవంతమైన అనుమతులు, నిరంతర మౌలిక వసతుల విస్తరణతో హైదరాబాద్ ఇప్పుడు దక్షిణ భారతదేశంలో ప్రధాన రియల్ ఎస్టేట్ కేంద్రంగా మరింత స్థిరపడుతోంది. ప్రాజెక్టు అప్రూవల్స్ సంఖ్య ఈ నగరం భవిష్యత్ నగర మోడల్‌గా ఎదుగుతున్నదని సూచిస్తోంది. ప్రస్తుత అప్రూవల్స్ కేవలం నిర్మాణ దశకే పరిమితం కావడం లేదు.. ఇవి దీర్ఘకాల నగర విస్తరణకు మార్గం చూపిస్తున్నాయి. మధ్యతరగతి కొనుగోలుదారులకు సరసమైన ధరల్లో గృహాలు అందుబాటులో ఉంటే, రాబోయే కాలంలో డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.
ఉప్పల్ నుంచి మెహిదీపట్నం వరకు..: విశ్వనగరంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్‌ను నిత్య నూతనంగా ఉంచేందుకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు పాలకులు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నగరంలో రద్దీ తగ్గింపుపై దృష్టిపెట్టింది. ఈ క్రమంలో ఫోర్త్ సిటీ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. మూసీ పునరుజ్జీవం కోసం ప్రణాళిక రూపొందించారు. తాజాగా నగరంలో పెరుగుతున్న వాహన రద్దీ, ప్రమాదాల నేపథ్యంలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని ట్రిపుల్‌ఎటీ?హైదరాబాద్ సంస్థ రద్దీ కూడళ్లపై తాత్కాలిక, దీర్ఘకాలిక పరిష్కారాల కోసం అధ్యయనం ప్రారంభించింది. ఇప్పటికే 21 అత్యధిక ట్రాఫిక్ పాయింట్లను గుర్తించగా, మరిన్ని ప్రాంతాలను పరిశీలించి నివేదిక సమర్పించనుంది. ఈ ప్రాంతాల్లో స్కైవేలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్‌లు నిర్మించేలా ప్రణాళిక రూపొందిస్తారు. ఉప్పల్ జంక్షన్‌లో ట్రాఫిక్‌ను తగ్గిస్తూ మెట్రో స్టేషన్‌తో అనుసంధానించబడిన ఫుట్‌వే ఇప్పటికే మంచి ఫలితాలు ఇస్తోంది. ప్రస్తుతం మెహిదీపట్నంలో స్కైవే పనులు కొనసాగుతున్నాయి. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జేఎన్టీయూ జంక్షన్ వద్ద సర్వేలు ప్రారంభమయ్యాయి. త్వరలో మియాపూర్,ఐకియా, ఎల్బీనగర్,ఐటీ కారిడార్‌లోని 10?15 కీలక కూడళ్లలో కూడా స్కైవేలు అమలుకాబోతున్నాయి. నగరంలో రద్దీ ప్రాంతాల సంఖ్య అధికంగా ఉండగా, ప్రభుత్వ నిధులపై మాత్రమే ఆధారపడ కూడదని హెచ్ఎండీఏ భావిస్తోంది. కొన్నిచోట్ల పీపీపీ విధానంలో నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుల్లో మాల్స్, ఐటీ భవనాలు, మెట్రో స్టేషన్లతో నేరుగా కలుపుకునే మార్గాలు ఏర్పాటు చేయడం లక్ష్యం. ఇది పాదచారుల కదలిక సులభతరం చేయడంతో పాటు ట్రాఫిక్ ఒత్తిడిని గణనీయంగా తగ్గిస్తుంది. గత ఏడాది నగరంలో నమోదైన 1,032 పాదచారుల ప్రమాదాల్లో 400 మంది మృ చెందగా, ప్రత్యేకంగా ఐటీ కారిడార్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ వరకు జరిగిన ప్రమాదాల్లో 190 మంది పాదచారులు ప్రాణాలు కోల్పోవడం అధికారులు మేల్కొన్నారు. పొడవైన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రోడ్లు దాటే ప్రమాదం నుంచి బయటపడటానికి లిఫ్టులు, ఎస్కలేటర్లతో కూడిన ఆధునిక స్కైవేలు ప్రజలకు ఉపశమనం కలిగించనున్నాయి. పాద చారుల రవాణా భద్రతను కాపాడుతూ, స్మార్ట్ సిటీ లక్ష్యానికి చేరువ కాగలదన్న ఆశతో ఈ ప్రాజెక్టులు త్వరలో రూపుదిద్దుకోనున్నాయి.

# కొత్త సంవత్సరం అందరికీ కలిసి రావాలి

## ఏఎస్ రావు నగర్ డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ నేత కేశెట్టి ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు..

**కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ డివిజన్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..**



కొత్త సంవత్సరం అందరికీ కలిసి రావాలని, ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఏఎస్ రావునగర్ డివిజన్ ప్రజలందరికీ 2026 సంవత్సరం ఆశాజనకంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని, యువతకు మంచి భవిష్యత్, మహిళలకు భద్రత, వృద్ధులకు గౌరవం కలగాలని ఆయన ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, సంతోషాలు, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పలు కీలక పథకాలను అమలు చేస్తోందని ఆయన గుర్తు చేశారు. మహిళల ఆర్థిక భద్రత కోసం మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు ఆర్థిక సహాయం, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు రవాణా భారాన్ని తగ్గించిందని తెలిపారు. పేద కుటుంబాలకు భద్రత కల్పించేందుకు రేషన్ కార్డు ద్వారా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. రైతుల సంక్షేమానికి రైతు భరోసా, వ్యవసాయానికి అవసరమైన మద్దతు ధరలు, సాగునీటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా ఉద్యోగ భర్తీ ప్రక్రియను వేగవంతం చేయడం, విద్యార్థులకు విద్యా భరోసా కల్పించేలా పలు నిర?యాలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యశ్రీ పరిధిని మరింత విస్తరించిందని చెప్పారు. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని కేశెట్టి ప్రసాద్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై ఎప్పుడూ పోరాటానికి సిద్ధంగా ఉంటామని, పార్టీ శ్రేణులు ప్రజల మధ్యే ఉండి పనిచేస్తాయని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్య పాలన వల్ల ఏర్పడ్డ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందుతుందని చెప్పారు.

మాటల కంటే పనితోనే రాజకీయాలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకత అని వ్యాఖ్యానించారు. చివరగా కొత్త సంవత్సరం ఏఎస్ రావునగర్ డివిజన్ ప్రజలందరికీ సుఖసంతోషాలు, మంచి ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు, సమగ్ర అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

– (ఏఎస్ రావు నగర్, తెలంగాణ దిశ)

# జర్నలిస్టు సంఘాలది 'కపట నాటకం'.. సర్కార్‌ది 'స్నేహ హస్తం'

## పదేళ్లు నిద్రపోయిన సంఘాలే.. నేడు మొసలి కన్నీరు కారుస్తున్నాయి

- ఆ ఆందోళనల వెనుక ఉన్నది జర్నలిస్టుల సంక్షేమం కాదు..స్వార్థ రాజకీయమే
- రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది జర్నలిస్టు ఫ్రెండ్లీ విధానం
- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ స్పష్టీకరణ
- కమిషనర్‌తో భేటీలో సమస్యల పరిష్కారంపై హామీ



**హైదరాబాద్, డిసెంబర్ 31, (తెలంగాణ దిశ) :** ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అక్రిడిటేషన్ రగడకు కారణం ప్రభుత్వం కాదని, దశాబ్దాలుగా జర్నలిజం వ్యవస్థను శాసిస్తున్న కొన్ని యూనియన్ల స్వార్థమేనని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా పెదవి విప్పని, పాదం కదపని నాయకులు.. ఇప్పుడు చేస్తున్న ధర్నాలు కేవలం 'కపట నాటకాలు' మాత్రమేనని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం జర్నలిస్టుల సమస్యల పట్ల అత్యంత సానుకూలంగా ఉందని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల, ఆర్గనైజింగ్ సెక్రటరీ క్రాంతి అన్నారు. మంగళవారం సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంకను కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టు నిధులు పక్కదారి పట్టిన, ఇన్సూరెన్స్ ఆగిపోయినా చోద్యం చూసిన కొన్ని సంఘాలు.. ఇప్పుడు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రభుత్వంపై బురద చల్లు తున్నాయని విమర్శించారు. జీవో రూపకల్పనలో లోపాలకు కారణం ఆ సంఘాల తప్పుడు సలహాలేనన్నారు. ప్రస్తుతం జర్నలిస్టులు తిరగబడే సరికి.. ప్లేట్ ఫిరాయించి ఆందోళనల పేరుతో కొత్త డ్రామాలు ఆడుతున్నారని వారు విమర్శిం చారు. జర్నలిస్టులు ఈ మోసాన్ని గమనించాలని టిఎస్ జెయు హెచ్చరించింది. జర్నలిస్టుల సమస్య లను కమిషనర్ టిఎస్ జెయు దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందన చాలా సానుకూలంగా స్పందించా రని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు అన్యాయం చేయడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్ది అందరికీ న్యాయం చేస్తామని ఆమె భరోసా ఇచ్చినట్లు తెలిపారు. జర్నలిస్టుల కుటుంబాలకు రక్షణగా నిలిచే 'గ్రూప్ ఇన్సూరెన్స్' పథకాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, త్వరలోనే దీనిపై నిర?యం వెలువడుతుందని ఆమె తెలిపారు. క్షేత్ర స్థాయి జర్నలిస్టులతో సమానంగా డెస్క్ జర్నలిస్టులకు కూడా ప్రభుత్వ పథకాలు, అక్రిడిటేషన్ వర్తింపజేసేలా జీవోలో మార్పులు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. గతంలో మాదిరిగా కాకుండా, చిన్న పత్రికల ఎంపానెల్ మెంట్ ప్రక్రియను సరళతరం చేసి, వాటికి అండగా ఉంటామని ప్రభుత్వం చెప్పినట్లు వెల్లడించారు. కొన్ని సంఘాలు చేస్తున్న విష ప్రచారాన్ని నమ్మవద్దని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టుల పక్షపాతని.. త్వరలోనే అన్ని సమస్యలకు సానుకూల పరిష్కారం లభిస్తుందని టిఎస్ జెయు నేతలు ఆశాభావం వ్యక్తం చేసారు.

# మట్టి తింటున్నాడు.. ప్రమాదమా?



మా బాబుకు మూడేండ్లు. యాక్టివ్‌గా ఉంటాడు. అల్లరి ఎక్కువే! బాగా చీదర కూడా చేస్తుంటాడు. మట్టి తింటున్నాడు. పైగా కింద పడిన పదార్థాలు కూడా తింటుంటాడు. భోజనం చేయడు. ఇప్పటికీ పాలు తాగుతాడు. ఎంత ప్రయత్నించినా పాలు మానడం లేదు. రోజుకు ఆరుసార్లు బాటిల్ పాలు తాగుతాడు! అన్నిటికన్నా ముఖ్యంగా మట్టి తినడం ఏదైనా ప్రమాదమా? సలహా ఇవ్వగలరు?

మీ అబ్బాయికి మూడేండ్లు అని చెబుతున్నారు. ఇంకా పాలు తాగుతున్నాడనిఅంటున్నారు. బిడ్డకు మొదటిఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. తర్వాతి ఆరు నెలలు క్రమంగా తల్లిపాలు తగ్గిస్తూ ఘన పదార్థాలు ఇవ్వాలి. రెండేండ్ల వయసు వచ్చే దాకా పిల్లలకు తల్లిపాలు ఇవ్వొచ్చు. అదనంగా 250 మిల్లీలీటర్ల కన్నా ఎక్కువగా పాలు ఇవ్వకూడదు. పాలు అధిక మోతాదులో తీసుకోవడం వల్ల బిడ్డకు ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తీసుకోడు. దీంతో బిడ్డ ఎదుగుదలకు అవసరమయ్యే విటమిన్లు, ఐరన్ లాంటి పోషకాలు లభ్యంకావు. బిడ్డకు పోషకాల న్యూనతఏర్పడుతుంది. మీబిడ్డ విషయంలో మట్టితినడం, కిందపడిన పదార్థాలు తినడం చేస్తున్నారని చెప్పారు. దీనిని పైకా అంటారు. 'ఐరన్ డెఫిషియెన్సీ– ఎనీమియా' ఉన్న పిల్లల్లో ఈ తరహా లక్షణాలు కనిపిస్తాయి. ఐరన్ లోపం వల్ల ఈ తరహా ప్రవర్తన కలుగుతుంది. మీ బిడ్డ విషయంలో ఎనీమియా ఉన్నదని నా అనుమానం. వెంటనే పీడియాట్రీషియన్‌ని సంప్రదించండి. అదేవిధంగా పాలు ఎక్కువగా తాగడం వల్ల మలబద్ధకం సమస్య కూడా తలెత్తుతుంది. మీరు మీ బిడ్డకు ఇచ్చే పాలు తక్షణం గణనీయంగా తగ్గించాల్సి ఉంటుంది. అంటే పాల పరిమాణం రోజుకు 250 మిల్లీలీటర్లకు మించకుండా చూసుకోండి. ఉదయం, సాయంత్రం చిన్నగ్లాసెడు చొప్పున పాలు ఇవ్వండి. దీంతోపాటు పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు ఇవ్వండి. అన్నం, కూరగాయలు, పెరుగు, మాంసాహారులైతే మటన్, చికెన్, గుడ్డు తదితర పదార్థాలు తగిన మోతాదులో బిడ్డకు అందివ్వండి. ఐరన్ పెరగడానికి వైద్యులు సిరప్ కూడా ఇస్తారు. అంతేకాకుండా ఐరన్ సమృద్ధిగా లభించే కాయగూరలు తినాలి. మాంసాహారులైతే మటన్, లివర్ లాంటివి పిల్లలకు పెట్టాలి. అలాగే హిమోగ్లోబిన్ టెస్ట్ చేయించండి. వైద్యుడి సలహా మేరకు ముందుకువెళ్లండి.

# ప్రొటీన్లు మోతాదు దాటొద్దు



మన శరీర నిర్మాణంలో, ఆరోగ్యంలో ప్రొటీన్లు కీలకపాత్ర పోషిస్తాయి. తగిన మోతాదులో ప్రొటీన్లు తీసుకోవడం వల్ల%ౌ% కండరాల పెరుగుదల, వాటి మరమ్మతు, బరువు నిర్వహణ, రోగ నిరోధక వ్యవస్థ పనితీరు సాఫీగా ఉండటం మొదలైన ప్రయోజనాలు ఎన్నో సమకూరుతాయి. ప్రొ టీన్ల లోపాన్ని సరిదిద్దుకోవడానికి మాంసం, సముద్ర ఆహారం, గుడ్లు, పాల ఉత్పత్తులు, బీన్స్, పప్పుధాన్యాలు, గింజలు, విత్తనాలు, సోయా లాంటివి తీసుకోవాలని నిపుణులు సూచిస్తారు. కొంతమందికి మాత్రం ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుంది. కాబట్టి, ఇతర పోషకాల లాగే ప్రొటీన్లు కూడా మోతాదు మించకుండా తీసుకోవాలి. కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితుల్లో అయితే అధిక ప్రొటీన్లు కీడుచేస్తాయి. అధిక ప్రొటీన్లు ఉన్న ఆహార పదార్థాలు ఎవరికి సమస్యాత్మకమో తెలుసుకుందాం.

కిడ్నీ వ్యాధిగ్రస్తులు: వీరిలో ప్రొటీన్లు శరీరంలో కలిసిపోయే (ప్రాసెసింగ్) ప్రక్రియ కష్టంగా ఉంటుంది. కాబట్టి, అధికంగా ప్రొటీన్లు తీసుకుంటే కిడ్నీలపై మరింత భారం పడుతుంది. సమస్య ముదురుతుంది. అధిక యూరిక్ ఆమ్లం : అధిక ప్రొటీన్లు ఉన్న ఆహారం, ప్రత్యేకించి రెడ్ మీట్, సముద్ర ఆహారం అధిక యూరిక్ ఆమ్లం సమస్యతో బాధపడేవారికి మరిన్ని సమస్యలు తెచ్చిపెడుతుంది. అధిక ప్రొటీన్లు శరీరంలో యూరిక్ ఆమ్లం స్థాయిలను పెంచుతాయి. దీంతో శరీరంలో గౌట్ (కీళ్లనొప్పులు), కిడ్నీల్లో రాళ్లు లాంటి సమస్యలు తలెత్తే ముప్పు ఉంది.కిడ్నీ సమస్యలు ఉన్న మధుమేహ రోగులు: మధుమేహ రోగుల్లో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ప్రొటీన్లు అధికంగా ఉన్న ఆహారం దోహదపడొచ్చు. కానీ, వారికి ఏదైనా కిడ్నీ వ్యాధిగానీ, నెఫ్రోపతీగానీ ఉంటే మాత్రం అధిక ప్రొటీన్లు ఉన్న ఆహారాలుహాని కలిగిస్తాయి. కాబట్టి, మీరేదైనా ఆరోగ్య సమస్యతో బాధపడుతుంటే, ప్రొటీన్లు ఎంత మోతాదులో తీసుకోవాలనే విషయంలో వైద్యుణ్ని గానీ, గుర్తింపు పొందిన పోషకాహార నిపుణుడిని (డైటీషియన్) గానీ సంప్రదించాలి. మీ ఆరోగ్య పరిస్థితులు, జీవనశైలిని బట్టి వాళ్లుమీకు అనుకూలమైన ఆహారవిధానాన్ని సూచిస్తారు. ప్రొటీన్లు మంచివని ఇష్టం వచ్చినంత తీసుకోకూడదని గుర్తుంచుకోవాలి.

# ఆందోళన.. అనారోగ్యం!

కొందరిలో ఏ చిన్న వార్త విన్నా.. గుండె వేగంగా కొట్టుకుంటుంది. ఛాతీలో బిగుసుకుపోయినట్లు అనిపిస్తుంది. ఈ సమస్య.. దీర్ఘకాలంలో గుండెపోటుకు దారితీస్తుంది. ముఖ్యంగా పెరిమెనోపాజ్, మెనోపాజ్ దశల్లో ఉన్న మహిళల్లో.. దీర్ఘకాలిక ఒత్తిడి హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతున్నదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలిక ఒత్తిడి, హార్మోన్లు, గుండె ఆరోగ్యం.. మహిళల జీవితాలతో లోతుగా ముడిపడి ఉంటాయనీ, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దీర్ఘకాలికంగా ఒత్తిడికి గురికావడం వల్ల శరీరంలో కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు పెరుగుతాయి. ఈ ఒత్తిడి హార్మోన్ ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ ఉత్పత్తికి అంతరాయం కలిగిస్తుంది. అధిక కార్టిసాల్.. రక్త నాళాలను బిగుతుగా చేస్తుంది. రక్తంలో చక్కెరను పెంచుతుంది.



# మొక్కజొన్న పీచును పడేయకండి..



మొక్క జొన్నలను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఒకప్పుడు ఇవి కేవలం సీజన్‌లోనే అందుబాటులో ఉండేవి. కానీ ఇప్పుడు ప్రతి సీజన్‌లోనూ అందుబాటులో ఉంటున్నాయి. మొక్కజొన్నలను చాలా మంది ఉడకబెట్టి లేదా కాల్చి తింటారు. ఎలా తిన్నా కూడా ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అయితే మొక్కజొన్నలను ఒలిచిన తరువాత కంకులను పడేస్తారు. కానీ వాటికి ఉండే పీచు మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అమెరికా, చైనా సంప్రదాయ వైద్య విధానంలో మొక్కజొన్న పీచును కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇందులో అనేక పోషకాలతోపాటు ఔషధ విలువలు కూడా ఉంటాయి. మొక్క జొన్న పీచు వల్ల మనకు కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఆర్థరైటిస్ నొప్పులకు..: మొక్కజొన్న పీచులో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు, స్టెరాల్స్, సాపోనిన్స్, అల్లన్‌టోయిన్, ఆల్కలాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు. శరీరంలోని వాపులు సైతం తగ్గిపోతాయి. మొక్క జొన్న పీచులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ఈ పీచులో ఉండే మెగ్నీషియం వాపులను, నొప్పులను తగ్గిస్తుంది. అందువల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది.

డయాబెటిస్ తగ్గేందుకు..: మొక్కజొన్న పీచు వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. క్లోమ గ్రంథిలో డ్యామేజ్ అయిన బీటా కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం తరచూ మొక్కజొన్న పీచును తీసుకోవడం వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందని తేల్చారు. అయితే పీచును నేరుగా తినలేరు కనుక దీన్ని నీటిలో వేసి మరిగించి తాగాల్సి ఉంటుంది. ఈ పీచు సహజసిద్ధమైన డైయురెటిక్‌గా కూడా పనిచేస్తుంది. శరీరంలో అదనంగా ఉన్న ద్రవాలను బయటకు పంపుతుంది. దీంతో పాదాలు, చేతుల్లో ఉండే వాపులు తగ్గిపోతాయి. అలాగే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పీచు ఎంతో మేలు చేస్తుంది.

మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లకు..: మొక్కజొన్న పీచు మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లను సైతం తగ్గిస్తుంది. మూత్రాశయం, జననావయవాల దగ్గర బ్యాక్టీరియా, ఫంగస్ చేరకుండా చూస్తుంది. మూత్రం ధారాళంగా వచ్చేలా చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలు పూర్తిగా బయటకు వెళ్లిపోతాయి. కిడ్నీ స్టోన్ల సమస్య ఉన్నవారు మొక్క జొన్న పీచు వేసి మరిగించిన నీళ్లను రోజూ తాగుతుంటే స్టోన్స్ కరిగిపోతాయి. మూత్రాశయ సంబంధ సమస్యలు ఉన్నవారికి కూడా ఈ కషాయం ఎంతగానో పనిచేస్తుంది. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు ఈ పీచును ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. దీని వల్ల చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి, మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఇలా మొక్కజొన్న పీచుతో అనేక లాభాలను పొందవచ్చు.

# శనీశ్వర అనుగ్రహం పొందాలి !



శనిప్రభావం వల్ల మంచీచెడూ రెండూ జరుగుతాయి. శనీశ్వరుడి వల్ల మంచే ఎక్కువగా జరుగుతుంటుంది. అలాగే శనీశ్వరుడిని ఆరాధిస్తే పరిహారం కూడా అవుతుంది. అందుకే శని అని పిలువకూడదు... శనీశ్వరుడు అనే పిలవాలని అంటారు. ఎందుకంటే.. శనీశ్వరుడి ప్రభావం వద్దే వద్దు అనుకునే వారే అధికంగా ఉంటారు. ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని అనే ఈ పేర్లు వింటేనే చాలామంది వణికి పోతారు. కానీ శనీశ్వరుడు ఇచ్చే విశేషాలను గురించి తెలుసుకుంటే.. శనిప్రభావంతో ఏర్పడే నష్టాలను చూసి జడుసుకోము. శనీశ్వరుడిని ఆరాధిస్తాం.

అదెలా గంటే? నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం' అంటారు.నీలాం జనం– అంటే నల్లటి కాటుక రూపంలో ఉండే వాడని, రవిపుత్రం అంటే.. సూర్యుని పుత్రుడని, యమాగ్రజం– అంటే యమునికి సోదరుడని, ఛాయా మార్తాండ సంభూతం .ఛాయాదేవికి మార్తాండు డికి అంటే సూర్యునికి జన్మించిన వాడైన శనీశ్వరునికి నమస్కరిస్తున్నా నని అర్థం.ఈ శ్లోకాన్ని స్మరిస్తే శనీశ్వరుడు మిమ్మల్ని అనుగ్రహిస్తాడు.

# చీరతో పట్టేసే చేప పిల్లలకు భలే డిమాండ్!



**కాకినాడ,తెలంగాణ దిశ :** గోదావరి జిల్లాలో పులసకు ఉన్న క్రేజ్ ఎంటో అందరికీ తెలిసిన విషయమే.. కానీ ఇంచుమించు ఈ సీజన్‌లో అంతే క్రేజ్ ఉన్న గోదావరి వంటకం చీరమేను..చీరతో వేటాడే ఈ చేపపిల్లల టేస్ట్ గు రించి మాంస ప్రియులు చాలా గొప్పగా చెబుతారు.. గోదావరిలో లభ్యమయ్యే ఈచీరమేను రేటు కూడా అంతేస్థాయిలో కూడా ఉంటుంది.. ఎందుకంటే ఇది అరుదుగా దొరికే సీజనల్ చీరమేను కావడం దీనికి ప్రధాన కారణం కూడా.. పూర్వ కాలంలో శేరు, తవ్వ, సోల కింద కొలిచి అమ్మే ఈ చీరమేను ఇప్పుడు కిలోల లెక్కన అమ్మకా లు సాగిస్తున్నారు.. ఒక కిలో చీరమేను రూ.3000 నుంచి రూ.4000 వరకు విక్రయాలు జరుగుతుండగా పావుకిలో చొప్పున కూడా అమ్మ కాలు చేస్తుంటారు స్థానికంగా ఉన్న మత్స్యకారులు.. తాజాగా చీరమేను సీజన్ కావడంతో పుదుచ్చేరీ యానం మార్కెట్‌లో చీరమేను ను కొనేం దుకు ఎగబడుతున్నారు నాన్ విజిటేరియన్స్...గోదావరిలో చీరమేను అరుదుగా దొరుకుతుంది కాబట్టే దీనికి ఇంత ధర పలుకుతుం దం టుంటారు చీరమేను గురించి తెలిసిన వారు.. గోదావరి ప్రవాహం ఓ వైపు, గోదావరిపై వీచే శీతల చల్లగాలులు మరోవైపు ఈ ప్రభావానికి దొందు జాతికి చెందిన చేపపిల్లలు సమూ హంగా నీటి ఉపరితలంపై నురగలాతేలుతూ కదులుతుంటాయి.. నీటిఅలల తాకిడికి నురగ కూడా తోడవ్వడంతో ఈసమాహాన్ని గుర్తించడం మత్స్యకారులకు చాలా తేలిక అవుతుంది.ఈ సమూహం కదలికను ముగ్గురు కలిసి చీరతో అడ్డుకుని పట్టుకుంటారు.. ఇది గట్టుపైకి తీసుకువచ్చి నీళ్లల్లో కడిగి బకెట్లలోఉంచుతారు.. వలకు చిక్కని చిన్న చేపపిల్లలు కావడం, సమూ హంగా కదలడంతో వలకు చిక్కవు గనుక ఈ చేపపిల్లలను చీరతో మాత్రమే పట్టుకునేందుకు వీలవుతుంది.. అందుకే వీటికి చీరమేను అనే పేరు వచ్చిందంటారు.. అయితే ఇప్పుడు సీడ్ నెట్ అందుబాటులో ఉండడం తో వీటితోనే చీరమేనును పట్టుకుంటున్నారు.గోదావరిలో అరుదుగాదొ రికే ఈ సీజనల్ చీరమేను కోసంమాంస ప్రియులు ఎందు కు అంతగా ఎగబడతారు అంటే వీటితో చేసిన వంటకాలు అంత రుచిగా ఉంటాయని చెబుతుంటారు.. చీరమేను చింతకాయ పులుసు, చీరమేను మసాలా కూర, చీరమేనుతో కలిపి వేసిన గారెలు అబ్బో ఆ టేస్టే వేరే లెవెల్ అంటుంటారు గోదావరి ప్రజలు.. ధవళేశ్వరం, అంతర్వేది, ఓడలరేవు ఇలా చాలా ప్రాంతాల్లో ఈ చీరమేను లభ్యం అవుతోంది.. కొంతమంది కిలోల లెక్కన విక్రయాలు చేస్తుండగా కొంత మంది కొలతల ప్రకారం అంటే శేరు, తవ్వ,సోల ప్రకారం కొలిచి అమ్ముతు న్నారు.

# ఆ లేడీ ఆఫీసర్ వయిలెంట్!

**అనంతపురం,తెలంగాణ దిశ :** సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఆర్డీవో సువర్ణపై మూకు మ్మడిగా కలెక్టర్‌కు కంప్లైంట్ ఇచ్చారు వీఆర్వోలు. ఆధార్ అప్డేట్ విషయంలో వెనకబడ్డారంటూ వీఆర్వోతో గుంజీలు తీయించారంటూఫిర్యాదు చేశారు. పుట్టపర్తిఆర్డీవో కార్యాలయంలో ఆధార్ అప్డే షన్‌పై వీఆర్వోలకు ప్రత్యేక శిక్షణ ప్రోగ్రామ్ జరిగింది. ఈ ట్రైనింగ్ సెషన్‌లో ఒడిసి మండలం వీఆర్వోపై మండిపడ్డారు ఆర్డీవో సువర్ణ. ఆధార్ అప్డేట్‌లో బాగా వెనకబడ్డారంటూ ఫైర్ అయ్యారు. ఆర్డీవో సువర్ణ అడిగిన ప్రశ్నలకు వీఆర్వో సమాధానం ఇచ్చాడు. ఆధార్ అప్డేషన్ జరగకపోవడానికి కారణాలను వివరించాడు. చాలామంది బెంగళూరుకు వలస వెళ్లారని.. వాళు వచ్చేంతవరకూ ఆధార్ అప్టేషన్ చేయలేమంటూ ఆర్డీవోకి సమాధానం ఇచ్చాడు వీఆర్వో.. అంతే,ఆర్డీవో సువర్ణకు సర్రున కోపమొచ్చింది. ఎప్పుడూ ఒకే కా రణం చెబుతూ తప్పించుకుంటావా అంటూ సువర్ణ మం డిప డ్డారు..అంతటితో ఆగకుండా, ఆధార్ అప్టేషన్‌లో వెనకబడినం దుకు గుంజీలు తీయాలంటూ ఆర్డీవో సువర్ణ ఆదేశించారు. ఆర్డీవో ఆర్డర్ వేయడంతో చేసేదేమిలేక.. మిగతా వీఆర్వోల ముందే గుంజీలు తీశాడు. దాంతో, అక్కడున్న వీఆర్వోలందరూ ఆర్డీవో సువర్ణపై ఎదురుతిరిగారు. ఏంటీ నియంతృత్వ పోకడ అంటూ ఆమెతో వాగ్వాదానికి దిగారు. గుంజీలు తీయించడం సరికాదం టూ ఆర్డీవోకు సూచించారు. ఎంతమంది చెప్పినా వినకు ండా వీఆర్వోతో గుంజీలు తీయించారు ఆర్డీవో. దాంతో, ఈ ఘటనపైజిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు వీఆర్వోలు. తమను అవ మానించారంటూ ఆర్డీవో సువర్ణపై కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు.మొత్తంఘటనపై విచారణ జరిపి, ఆర్డీవో సువర్ణపై చట్టపర ంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు వీఆర్వోలు..

# పీ4 పథకంతో కుటుంబాల దత్తత

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా థింక్ ట్యాంక్ ను ఏర్పాటు చేసుకుంటారు. వారు అనేక రకాలుగా ఆలోచించి ఇటు ఓటు బ్యాంకు పెరిగి రాజకీ యంగా పార్టీ బలోపేతం అవ్వడమే కాకుండా చంద్రబాబు పాలనకు మంచి మార్కులు జనంలో పడేలా అన్ని రకాలుగా ఆలోచించి తగిన పథకాలను రూపొందిస్తారు. థింక్ ట్యాంక్ రూపొందించిన వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే చంద్రబాబు అందిపుచ్చుకుంటారు. అందులో నుంచి ఈ ఏడాది వచ్చిందే పీ4 పథకం. పేదరిక నిర్మూలన కోసం ఈ పథకాన్ని తెచ్చారు. సంపన్నులు పది శాతం ఉంటే పేదరికం ఎక్కువ శాతం ఉంది కాబట్టి వారిని ఆదుకునేందుక ఈ పథకాన్ని తెచ్చారు.మొన్న ఉగాది నాడు పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అయితే ఆశించిన రీతిలో ఇప్పటి వరకూ పెద్దగా రెస్పాన్స్ రాకపోవడంతో చంద్రబాబు పీ4 పథకానికి సంపన్నులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులతో పాటు తనకు సుదీర్ఘకాలం నుంచి సహకారం అందిస్తూ వస్తున్న పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి కనీసం ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా సంపన్నులు నేరుగా పేదలను ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారిలో ప్రధానంగా సంపన్నులను గురించి పీ4 పథకానికి సాయం అందించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వంతుగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇది ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండగ నాటికి ఎంత మేర బంగారు కుటుంబాలకు లబ్ది జరిగింది? సంపన్నుల పేర్లతో పాటు పారదర్శకంగా వివరాలను వెల్లడించి ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా అవసరమైన చర్యలు సత్వరం ప్రారంభించాలని గట్టిగా కోరారు. తర్వాత పథకం దానంతట అదే విస్తృతంగా డెవెలెప్ అవుతుందని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు.ముఖ్యంగా పేదరికంలో మగ్గుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని బంగారు కుటుంబాల కింద ఎంపిక చేస్తే వారు కూడా పార్టీ జెండా దించకుండా మరింతగా రాజకీయంగా ఉపయోగపడతారని చంద్రబాబు వేస్తున్న అంచనాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో పాటు వచ్చే ఏడాది కూడా మరో కొత్త పథకంతో జనం ముందుకు రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు థింక్ ట్యాంక్ నాలుగైదు పథకాలకు రూపకల్పన చేసినట్లు సమాచారం. ప్రజలు ఎక్కువ శాతం మంది లబ్ది పొందేలా మరొక కొత్త పథకాన్ని చంద్రబాబు తెచ్చేయోచనలో ఉన్నారు.

# దేశంలో నీటియాజామన్య లోపం..!

న్యూఢిల్లీ: వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించడం లేదు. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు. వరదలతో సా మాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. దేశంలో జాతీయ జలవిధానం కూడా అమలు కావడం లేదు. ప్రధాని మోడీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా పదకొండేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వరద ప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధ రాష్ట్రాల్లో చెరువుల ను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణా లు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు.ఈక్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకో వాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవా టు చేసుకోవాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయా లు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడ ంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపు ణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్నతేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగా యి. చివరకు మళ్లీ నీరుస ముద్రానికి చేరింది.తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందిం చాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి.జలవిధానంకూడా అవసరమని గుర్తించాలి. జలవిధానం తోనదులనుదారి మళ్లిం చగలిగితే నీటి కటకటలు రావు.

# అరణి శ్రీనివాస్ కు తప్పని పాత వాసనలు!

తిరుపతి: తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహంగా ఉన్నట్లు కనిపిస్తుంది. వైసీపీ నుంచి వచ్చి పార్టీలో చేరినా ఆరణి శ్రీనివాసులకు తిరుపతి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చారు. టీడీపీ బలంగా ఉన్నప్పటికీ, అక్కడ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తనకు కావాలని గట్టిగా కోరినప్పటికీ పవన్ కల్యాణ్ తిరుపతి నియోజకవర్గం సీటును పట్టుబట్టి జనసేన ఖాతాలో వేసుకున్నారు. పొత్తులో భాగంగా రాయలసీమలోని తిరుపతితో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గాలను ఎంచుకున్నారు. చంద్రబాబు నాయుడు కూడా నాడు పొత్తులో భాగంగా తిరుపతి సీటును జనసేనకు కేటాయించారు. దీంతో కూటమి గాలిలో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైసీపీ నుంచి జనసేనలోకి గతంలో చిత్తూరు ఎమ్మెల్యేగా వైసీపీలో ఉన్న ఆయన పార్టీ మారి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అయ్యారు.కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆరణి శ్రీనివాసులు పార్టీ క్యాడర్ ను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన క్యాడర్ ను పక్కన పెట్టి కొందరు వైసీపీ నేతలకు టచ్‌లో ఉన్నారంటూ ఆరో?పణలు పలు దఫాలు ఎదుర్కొన్నారు.

# ఆ పది రాష్ట్రాలకే సంపన్నులు పరిమితం..

## – అక్కడే అభివృద్ధి కేంద్రీకృతం
## – మిగిలిన భారతావనిలో అన్నీ సమస్యలే
## – దేశంలో పెరిగిపోతున్న అంతరాలు




న్యూఢిల్లీ : దేశంలో 1,687 మందికి వెయ్యి కోట్ల రూపాయలకు పైగా సంపద ఉంది. అలాగే 358 మంది వద్ద ఎనిమిదిన్నర వేల కోట్ల సంపద పోగుపడి ఉంది. వీరందరి వద్ద కలిపి ఉన్న సంపద భారత జీడీపీలో దాదాపు సగానికి సమానమని హూరన్ ఇండియా రిచ్ తాజా జాబితా తెలిపింది. ఈ గణాంకాలు దేశానికి గర్వకారణమ ని అనిపిస్తోంది కదూ ! కానీ నాణేనికి మరో వైపు కూడా చూస్తే చేదునిజాలు బయటపడతాయి. కనిపిస్తున్న సుందర దృశ్యం అదృశ్య మవుతుంది. ఈ సంపద అంతా దాదాపుగా దేశంలోని కొన్ని ప్రాంతా లలోనే కన్పిస్తుంది. భారతదేశానికి చెందిన మిలియనీర్ కుటుంబాల లో సగానికి పైగా కుటుంబాలు మహారాష్ట్ర, ఢిల్లీ, తమిళనాడు, కర్నాటక, గుజరాత్‌లోనే ఉండడం గమనార్హం. తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానా.. వీటిని కూడా కలుపుకుం టే భారత వృద్ధిలో 90శాతం ఈ పది రాష్ట్రాలలోనే మనకు కన్పిస్తుంది. మరో మాటలో చెప్పాలంటే ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, అహ్మదాబాద్ నగరాలలోనే సంపద సృష్టి జరుగుతోంది. మిగిలిన ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉన్నాయి. హూరన్ నివేదికను పరిశీలిస్తే పరస్పర విరుద్ధమైన అంశాలు ఎన్నో కన్పిస్తాయి. అది కేవలం సంపన్నుల జాబితా మాత్రమే కాదు. దేశంలో అభివృద్ధి ఎక్కడ కేంద్రీకృతమైంది, అది ఇంకా ఎక్కడ కన్పించడం లేదు అనే అంశాలను కూడా ఆ నివేదిక స్పృశించింది. కొన్ని రాష్ట్రాలలోనేఎందుకు కేంద్రీకృతం?: సంపద ఎక్కడఉంటే అక్కడ అవకాశాలు లభిస్తాయని చెబుతుంటారు. మహారాష్ట్రలో వాణిజ్య రాజధాని ముంబయి ఉంది. ఆ రాష్ట్రంలో వెయ్యి కోట్ల రూపాయలకు పైగా సంపద ఉన్న వారు 548 మంది. అంటే దేశంలో ఉన్న సంపన్ను ల్లో సగం మంది మహారాష్ట్రలోనే ఉన్నారన్న మాట. ఢిల్లీలో 223 మంది సంపన్నులు ఉండగా కర్నాటక, గుజరాత్, తమిళనాడు, తెలం గాణలో మిగిలిన వారు నివసిస్తున్నారు. దీనిని బట్టి అర్ధమవుతున్న విషయం ఏమిటంటే ఎక్కడ డబ్బు ఉంటే అక్కడ వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. మౌలిక సదుపాయాలు ఉంటాయి. పెట్టుబడిదారులకు విశ్వాసం కలుగుతుంది. ముంబయి లేదా బెంగళూరులో వ్యాపారం ప్రారంభించాలని అనుకుంటే పెట్టుబడిని సమీకరించడం సులభం. నిపుణులైన సిబ్బంది లభిస్తారు. డబ్బు ఖర్చు చేసే వినియోగదదారులూ దొరుకుతారు. అదే ఇండోర్‌లోనో పాట్నాలోనూ వ్యాపారం చేస్తే అభివృద్ధి చెందడానికి చాలా కాలం పడుతుంది. ఏం తయారు చేస్తున్నామన్న దాని కంటే ఎక్కడ తయారు చేస్తున్నామన్నదే ముఖ్యమని ఓ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ యజమాని వ్యాఖ్యానించారు.

# "హ్యాండ్" ఇస్తారా అండగా నిలబడతారా..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై జనాభి ప్రాయం తెలిపే ఎన్నికలు త్వరలో జరగనున్నాంయి. గ్రామీణ, ప ట్టణ ప్రాంతాల్లో పార్టీ పరిస్థితి, ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపైనే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పబోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండేళ్లు దాటి పోయింది. ఈ రెండేళ్లలో ఒకే ఒక ఉప ఎన్నిక జరిగింది. కంటోన్మెంట్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎ న్నికల్లో విజయం సాధించినప్పటికీ అది అధికారంలో ఉన్న పార్టీపై ప్రజలు మొగ్గు చూపారని అనుకోవాలి. కానీ నేడు అలా కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నాయి. పల్లెలు, పట్టణాలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకో నున్నారు. అయితే ఈ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిష్టాత్మక మని చెప్పాలి. ఎందుకంటే ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంతో పాటు ఇచ్చిన హామీలను ఏ మేరకు అమలు జరిపారన్న దానిపైనే ఈ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసే అవకాశముంది. ప్రధానంగా రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా పథకాన్నిఅమలు చేసినప్పటికీ యూరియా కొరత కొంత రైతుల్లో అసంతృప్తి ఉంది. మరొకవైపు ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఈ ప్రభుత్వంలో బాగానే విడుదలయ్యాయి. అయినా నిరుద్యోగ యువతలో ఎంత మేరకు అసంతృప్తి ఉందన్నది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా స్పష్టమవుతుందిఇక ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేసింది. ఇది తమకు పాజిటివ్ గా ఓటింగ్ ఉంటుందని కాంగ్రెస్ నేతలు అంచనా వేసుకుంటున్నారు. మరొకవైపు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కూడా ఒకరకంగా తమకు అనుకూలంగా మారతాయని భావిస్తున్నారు. అయితే ఇచ్చిన హామీలు ఎంతమందికి అమలయ్యాయి ఎంత మంది లబ్ది పొందారు గత ప్రభుత్వం లో లబ్ది పొందిన వారితో పాటు ఈ ప్రభుత్వంలో మరికొంత మంది ప్రయోజనం పొందారా లేక కోత విధించారా అనేది ఫలితాలను బట్టి వెల్లడవుతుంది. గత ప్రభుత్వంలో కల్యాణ లక్ష్మి పథకం అమలయ్యేది. ఇలా కొన్ని హామీలను అమలు చేయకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళుతుంది. మరి ప్రజలు హ్యాండ్ ఇస్తారా కాంగ్రెస్ కు అండగా నిలబడతారా అన్నదిఎన్నికల ఫలితాల మాత్రమే తెలియనుంది.రాష్ట్రంలోని 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాగే 12,733 పంచయతీలకు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.తెలంగాణలో నేటి నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేసింది. తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు 1.12 లక్షల పోలింగ్ స్టేషన్లను గుర్తించా రు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నా యి. ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలి విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 31 న తొలి విడత పోలింగ్ జరగనుంది. పంచాయతీలకు రెండో విడత పోలింగ్ నవంబరు నాలుగో తేదీన, మూడో విడత నవంబరు 8వ తేదీన నిర్వహించనున్నారు. పోలింత్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు జరుగుతుంది. నవంబరు 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ జరగనుంది.

# మధురవనం దోపిడీ..!

**నల్గొండ,తెలంగాణ దిశ :** అది కొండమల్లేపల్లిలోని మండలంలోని కోల్‌ముం తల్‌పహాడ్ గ్రామం. పైగా హైదరాబాద్– నాగార్జునసాగర్ హైవే. ఇంకేముందీ పచ్చని భూముల్ని వెంచర్లుగా మార్చేసి.. రంగురం గుల బ్రోచర్లతో కస్టమర్లను బురిడీ కొట్టించి.. ఆఫర్ల పేరుతో ప్లాట్లను అంటగడుతున్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ భారీ ఫామ్ లాండ్ దందాకు తెరలేపింది.మధురవనం పేరుతో ఏకంగా 243 ఫామ్ ల్యాండ్ ప్లాట్లను వెంచర్‌గా చేసి విక్రయాలను మొదలుపెట్టింది. అయితే సదరు వెంచర్ ఏర్పాటుకు కనీస అనుమతులు లేకపోవడం గమనార్హం. అయితే ఈ ఫామ్ ల్యాండ్ అక్రమ దందాకు రెవెన్యూ యంత్రాంగం వంతపాడుతుండడం కొసమెరుపు. వ్యవసాయ భూమిని గుంటల్లో రిజిస్ట్రేషన్ చేసేందుకు కొండమల్లేపల్లి తహసీ ల్దార్ కార్యాలయం వేదిక అయ్యింది. ఇంత జరుగుతున్నా.. జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొద్దు నిద్రను వీడడం లేదు.కొండమ ల్లేపల్లి మండలంలోని కోల్‌ముంతల్‌పహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 89,90,92,93ల్లో విజన్ ఇన్‌ఫ్రా డవల పర్స్‌ఆధ్వర్యంలో మధురవనం పేరుఫ్యామ్ ల్యాండ్ వెంచర్ ఏర్పాట య్యింది. ఈ వెంచర్‌లో ఒక గుంట దగ్గరి నుంచి మొదలు పెడితే.. ఐదారుగుంటల వరకు గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్లు జరుగు తున్నాయి. నిజానికి డీటీసీపీ, రేరా వంటి అనుమతులేవి లేకుండానే ఫామ్‌ల్యాండ్ ప్లాట్ల విక్రయాలు జోరందుకున్నాయి. అయితే సదరు వెంచర్ యాజమాన్యం ఇందులో కొత్త తరహా దందాకు తెరలేపిం ది. రిజిస్ట్రేషన్లు గుంటల్లో చేస్తున్నప్పటికీ.. అమ్మకాలు మాత్రం గజాల లెక్కన డబ్బులు దండుకుంటుండడం గమనార్హం. అయితే ప్రతి ఆదివారం స్పెషల్ ఆఫర్ పేరుతో కస్టమర్లను వెంచర్ వద్దకు తీసుకొచ్చి నాన్‌వెజ్ భోజనం.. రంగురం గుల బ్రోచర్లతో బురిడీ కొట్టించి ప్లాట్లను అంటగట్టేస్తున్నారు.పైగా హైదరాబాద్– నాగార్జున సాగర్‌హైవే కావడంతో హైదరాబాద్ మహానగరంతో పాటు మహ బూబ్‌నగర్, నల్లగొండ జిల్లా కేంద్రాల నుంచి సైతం కస్టమర్లను కార్లలో తరలించి ప్లాట్లు కొనుగోలు చేసేలా మాయమాటలు చెబుతుండడం కొసమెరుపు.హైదరాబాద్– నాగార్జునసాగర్ హైవేదే భవిష్యత్ అంతా.. ఫ్యూచర్‌లో ఇక్కడ సైతం ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ వంటివి రాబోతున్నాయి. హైదరాబాద్ చుట్టూ పక్కలా భూమి అయిపోయింది. ఇక మిగిలింది ఈ హైవేకే. పైగా నాగార్జునసాగర్ ప్రాజెక్టును హైదరాబాద్ మహానగరం భవిష్యత్‌లో పర్యాటకంగా కలిసిపోయే పరిస్థితి వస్తుందంటూ కస్టమర్లను గాలిలోనే మేడలు కట్టేలాచేస్తున్నారు.వాస్తవానికి సగటు సామాన్యుడు భవిష్యత్ అవసరాల కోసం.. పిల్లల ఫ్యూచర్ కోసం మాత్రమే ప్లాట్లను కొనుగోలు చేస్తుంటారు. ఆ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని కస్టమర్లు ప్లాట్లు బుక్ చేసేవరకు వదలడం లేదు.ఈ దందాలో ఏజెంట్లు, దళారులకు భారీగా కమిషన్లు ఇస్తుండడంతో ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఇదే పనిచేస్తూ తోటి ఉద్యోగులు, బంధువులు, స్నేహితులకు అక్రమ ప్లాట్లను అంటగడుతున్నారు. తీరా ఆ ఫాట్లలో ఇల్లు కట్టుకోవాలంటే.. మస్తు తిప్పలు పడాల్సి వస్తుంది.

# 'సనాతన' ఉన్మాదం..!

దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై సనాతనధర్మోన్మాదం తలకెక్కించుకున్న న్యాయవాది బూటు విసిరి దాడికి యత్నించిన అత్యంత ఆందోళనకర ఘటన ప్రస్తుతం దేశంలో నెలకొన్న దుస్థితిని తెలుపుతుంది. అత్యున్నత న్యాయస్థానంలో, అదీ ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు జరుగుతుండగా దుండగ మనస్తత్వం నిలువెల్లా నింపుకున్న ఒక లాయర్ ఎలాంటి జంకు భయం లేకుండా చీఫ్ జస్టిస్ పోడియం వైపుదూసుకెళ్లి దాడికి తెగబడటాన్ని తీవ్రంగా పరిగణించాలి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించారు. ఈ హఠాత్పరిణామంతో కోర్టులో తీవ్ర గందరగోళం నెలకొనగా, ఇటువంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయబోవని గవాయ్ చూపిన నిబ్బరం న్యాయవ్యవస్థపై గౌరవాన్ని, మన జ్యుడీషియరీ ధృఢత్వాన్ని ఇనుమడింపజేసింది. కాగా దాడి చేసిన వ్యక్తి సనాతన ధర్మానికి అవమానం జరిగితే సహించబోమంటూ కోర్టు హాలులో చేసిన నినాదాలనుబట్టి దాడికి ప్రేరణ ఏమిటో, ఎవరో సులభంగానే బోధ పడుతుంది. జస్టిస్ గవాయ్‌పై దాడి ఉదంతంపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతు న్నాయి. రాజ్యాంగ రక్షణను అభిలషించే ప్రతి ఒక్కరూ చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండించాలి. జస్టిస్ గవాయ్ పై దాడి ఘటన అదేదో సా దాసీదా యాదృచ్ఛికంగా చోటు చేసుకున్నది కాదు. కేవలం ఒక వ్యక్తి పిచ్చి అంతనకన్నా కాదు. వందేళ్ల ఆర్‌ఎస్‌ఎస్, పరివారం ప్రజల మెదళ్లకు ఎక్కించిన విద్వేష విషం.

ప్రజల్లో మత విభజన సిద్ధాంత భావజాల వ్యాప్తిని ఘటన ప్రతిబింబిస్తుంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక వ్యవస్థల ధ్వంసం సైద్ధాంతికం గా ఒక పథకం ప్రకారం సాగుతోంది. న్యాయ వ్యవస్థను సైతంవదిలిపెట్ట లేదు.జస్టిస్ గవాయ్ పై దాడి రాజ్యాంగానికి, ప్రజలకు అవమానం. సనాతన ధర్మాన్ని మోడీ ప్రభుత్వం భుజానికెత్తుకొని ప్రచారం చేస్తున్న తరుణంలో, జస్టిస్ గవాయ్ పై దాడుల వంటివే సనాతనధర్మమా?మోడీ, బిజెపి సమాధానం చెప్పాలి. మన రాష్ట్రం లో సనాతన ధర్మంపై ప్రచారం చేస్తున్న జనసేనాని పవన్ కళ్యాణ్, చీఫ్ జస్టిస్‌పై సనాతన వాది దాడిని ఖండిస్తారా, లేక మద్దతిస్తారో స్పష్టం చేయాలి. గవాయ్ పై దాడిని తరతమ భేదం లేకుండా పార్టీలు, సంస్థలు, వ్యక్తులు నిరసిస్తుండగా, ఇప్పటి వరకు బిజెపి, మోడీ ప్రభుత్వం నుంచి ఎలాంటి బహిరంగ స్పందన వెలువడలేదు. దీన్నిబట్టి దాడిని పరోక్షంగా స్వాగతిస్తున్నారనుకోవాలి. జస్టిస్ గవాయ్ దళిత కులానికి చెందిన వారైనందున, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ అయిన దగ్గర నుంచీ సంఘ్ పరివారం, బిజెపి ఆయన్ని లక్ష్యంగా చేసుకొని వ్యతిరేక ప్రచారం లంకించుకున్నాయి. చీఫ్ జస్టిస్ బాధ్యతలు స్వీకరించాక మే నెలలో తొలిసారి స్వంత రాష్ట్రం ముంబరు పర్యటనకు వెళ్లినప్పుడు, అక్కడి బిజెపి ప్రభుత్వం కనీస ప్రొటోకాల్ పాటించకుండా ఘోరంగా అవమానపర్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, ముంబరు పోలీస్ కమిషనర్ వంటి ముఖ్య అధికారులు గవారు పర్యటనకు ఉద్దేశపూర్వకంగా దుమ్మాకొట్టారు. అనంతరం పొరపాటు జరిగిందని మహారాష్ట్ర సర్కార్ సుప్రీం కోర్టు ముందు తప్పు ఒప్పుకొని విచారం వ్యక్తం చేయాల్సి వచ్చింది. జస్టిస్ గవాయ్ తల్లిదండ్రులపై మహారా ష్ట్రలో నిసంఫ్న పరివార్ మూకలు సోషల్‌మీడియాలో వ్యతిరేక ప్ర చారం చేస్తుండటంపై వారు బహిరంగంగా నిరసన తెలియజేశారు.

మహారా ష్ట్రలోని అమరావతిలో నిర్వహించిన ఆర్‌ఎస్‌ఎస్ శతవార్షికోత్సవానికి రావాలన్న ఆహ్వానాన్ని తిరస్కరిస్తున్నట్లు గవాయ్ తల్లి ప్రకటించారు. బీహార్ ఓటర్ల సవరణ, గవర్నర్ల వ్యవహారశైలి తదితరాలపై గవాయ్ జారీ ఉత్తర్వుల నేపథ్యంలో రాజకీయ కారణాలు కూడా ఆయనపై దాడికి పురిగొల్పి ఉండవచ్చు.

ఉద్దేశపూర్వకంగానే సంఘ్‌పరివారం, బిజెపి పగబట్టి వెంటబడి వేధిస్తున్నాయని అర్థమ వుతుంది. ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమన్న పరివార్ హెచ్చ రికగా గవాయ్ పై దాడిని పరిగణించాలి. విభజన, విషపూరిత రాజకీయాల ప్రభావంతో సాగుతున్న విద్వేష చర్యలను అందరూ కలిసి సమర్థవంతంగా ఎదుర్కోవాలి.

# సరిహద్దులు దాటుతున్న సబ్సిడీ బియ్యం..!



**జయశంకర్ ,తెలంగాణ దిశ :** ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సన్నబి య్యం పథకం స్మగ్లర్లకు వరంలా మారింది. సబ్సిడీ బియ్యం సరిహద్దులు దాటుతున్న రాష్ట్ర సరిహద్దుల్లోని అధికారుల్లో చలనం లేదు. కాళ్ళు లేని బియ్యం స్మగ్లర్ యదేచ్ఛగా పేదల బియ్యంను లారీల్లో తరలిస్తున్న కండ్లున్న అధిక్షరులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నింస్తున్నారు. పిడిఎస్‌రైస్ అక్రమ సరఫరాలో సమూల మార్పులు తీసుకొచ్చిన అక్రమ వ్యాపారం మాత్రం ఆగడం లేదు. పొరుగు రాష్ట్రాల్లో దొడ్డు బియ్యానికి ఎక్కువ డిమాండ్ ఉండడంతో ఇంతకాలం స్మగ్లర్లు ఇష్ట రాజ్యాంగా నడిపింది. అయితే రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యానికి బదులుగా సన్నబియ్యం సరఫరా చేసినట్లయితే లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుం టారని భావించింది రాష్ట్ర ప్రభుత్వం. ఇందులో భాగంగా సన్న బియ్యం సరఫరాచేయడం మొదలుపెట్టింది. ఆహార భద్రతల కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం సరఫరా చేస్తుండడంతో అవి దారి మల్లె అవకాశం ఉండదని వేసిన అంచనాలు మహారాష్ట్రకు చెందిన ఒక బడా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారి తలకిందుల చేసి ప్రభుత్వాన్ని బురిడీ కొట్టిం చాడు. గతంలో 18రూపాయలకు కిలో చొప్పున దొడ్డుబియ్యం కొనుగో లు చేసిన అక్రమ వ్యాపారస్తులు సన్నబియాన్ని మాత్రం 24రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్నట్టుగా సమాచారం. సన్నబియ్యానికి పొరుగు నే ఉన్న మహారాష్ట్రలో అంతగా డిమాండ్ లేనప్పటికీ తెలంగాణలోని రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం మాత్రం నల్ల బజారు కుతరలిపోతూనే ఉన్నాయి, గతంలో 80నుండి 90శాతం దొడ్డు బియ్యం స్మగ్లర్ల ద్వారా రవాణా కాగా ఇప్పుడు 40 శాతం వరకు పిడిఎస్ రైస్ అక్రమ రమణా అవుతున్నట్టుగా సమాచారం. సన్న బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీస్మగ్లింగ్ జరుగుతుందన్న సమాచారం అందుకున్న తెలంగాణసివిల్ సప్లై విజిలెన్స్ విభాగం అధికారులు మొదట్లో దాడులు చేశారు. రేషన్ దుకాణాలకు చేరాల్సిన సన్న బియ్యం కూడా దారి మల్లుతున్నాయని రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని నిరూపించారు. అయితే ఆ తర్వాత విజిలెన్స్ అధికారులు దాడులు నామమాత్రం కావడంతో నెమ్మదిగా వ్యాపారులు సన్నబియ్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు తమ పావులు కదుపుతున్నారు. మహారాష్ట్రలోని గడ్చిరోని జిల్లా సిరోంచ తాలూకా కేంద్రానికి మంచిర్యాల జిల్లా చెన్నూరు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ ప్రాంతం మీదగా సన్న బియ్యం సరఫరా అవుతున్నట్టుగా ప్రచారం జరుగుతుంది. గతంలో మాదిరిగానే కమిషన్ ఏజెంట్లు ఏర్పాటు చేసుకున్న బడా వ్యాపారస్తుడు వారికి కిలోకు రెండు వరకు కమిషన్ ఇచ్చాడని తెలిసింది. రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న సన్నబియ్యాన్ని సేకరించేందుకు సదరు వ్యాపారుల నెట్వర్క్ అన్ని గ్రామాల్లో పనిచేస్తునట్టుగా తెలుస్తోంది సరిహద్దులు గ్రామాలు చేరుకున్న రేషన్ బియ్యం గోదావరి నది దాటి సిరోంచకు తరిపోతున్నాయి,మహారాష్ట్రలోని వివిధ పట్టణాలలో బహిరంగ ంగా మార్కెట్లో విక్రయిస్తున్నట్లు సమాచారం ఆసిఫాబాద్ జిల్లాలోని ఓ ప్రాంతానికి కూడా రేషన్ బియ్యం సేకరిస్తున్నట్టుగా ప్రచారం జరుగుతుంది. మంచి ర్యాలీ ఆసిఫాబాద్ మార్గమధ్యలో ఓ రైల్వే స్టేషన్ సమీపంలో రేషన్ బియ్యంసేకరించి వ్యాపారులు దర్జాగా తమ దందా కొనసాగిస్తున్నారని ప్రచారంజరుగుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి రేషన్ బియ్యం ఈ ప్రాంతానికి చేరుతున్న తర్వాత వాటి సంచులు మార్చి బహిరంగ మార్కెట్లో 40 రూపాయల కిలో లేదా 45 రూపాయల కు విక్రయిస్తున్నట్టుగా సమాచారం, అయితే మహారాష్ట్రలోని సిరోంచకు తెలంగాణలోనీ మంచిర్యాల ఆసిఫాబాద్ రహదారిలోని రైల్వే స్టేషన్ సమీపంలో రెండు షెల్టర్లు పాయింట్లు కూడా ప్రధాన రహదారులుగా సమీపంలోఏర్పాటు చేసుకొని దందాకొనసాగిస్తున్నారని తెలిసిం ది.పిడిఎస్ రైస్ దందాల్లో పోలీసులు మామూల్లు అడుగుతున్నా రని చేతులు తడపాలని డిమాండ్ చేస్తున్నారని వ్యాపారులు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్ర యించినట్లు సందర్భాలు ఉన్నాయి, లంచం ఇస్తూ పోలీసులుఅధికారులను రెడ్ హ్యాండెడ్గా రేషన్ బియ్యం స్మగ్లింగ్ చేస్తున్న వ్యాపారులు ఏసీబీ పట్టించిన సంఘటనలు ఉన్నాయి. వీటి ఆధారంగా సివిల్‌సప్లై విజిలెన్స్ విభాగం దర్యాప్తు ఎందుకు చేయడంలేదన్నది కూడా అంతుచిక్కకుండా పోతుంది. రేషన్ బియ్యం అంత పెద్ద మొత్తంలో ఎక్కడకు తరలిపోతున్నాయి. ఆ బియ్యాన్ని పోలీసులు ఏసీబీకి పట్టించిన వ్యాపారికి ఏంసంబంధం ఉంది. అసలు ఆవ్యాపారి ఆబియ్యాన్ని అంత పెద్ద మొత్తంలో సేకరించడానికి కారణం ఏంటి. చెప్పినట్లయితే ప్రధానంగా సిరోంచ తాలూకా కేంద్రానికి చెందిన ఒక తెలుగు వ్యాపారి జీవితాంతం ఊసలు లెక్కపెట్టే కేసులు కూడా ఉన్నాయని సమాచారం.

# అజమాయిషీ లేని ఆకాశమే ఎజెండా..!

చల్లపల్లి స్వరూపరాణి 'మంకెన పువ్వు' నుంచి 'అల్లిక' వరకు మనిషిని ప్రతిష్టించుకోవల్సిన అవసరాన్ని గట్టిగా వినిపిస్తున్నారు. పురుషాహంకారాన్ని, కులాధిపత్యాన్ని ప్రశ్నిస్తూనే దేశీయ ఫాసిజాన్ని కడిగి పారేస్తున్నారు. ఆమె కవిత్వం నిండా కుట్రల ప్రతిబింబాల పరావర్తనాలు చిత్రీకరణ ఉంది. తొలి దళిత స్త్రీవాద కవయిత్రిగా స్వరూపరాణి ప్రయాణం మూడు దశాబ్దాల కాలానికి చేరుకుంది. వాస్తవిక దృష్టితో పాటు కవిత్వంలో కళాత్మకత ఉంటుంది. దళితవాడల, బహుజన జనాల మానసిక సంఘర్షణ, ఉద్యమ స్ఫూర్తి, చైతన్యపు జాడలు, మనువు మాటల పట్ల ధిక్కారం,

మత రాజకీయాల పట్ల నిరసన కనిపిస్తాయి. మూడు కవితా సంపుటాల్లోను ఆమె స్వరంలో అచ్చంగా పల్లెటూరి దళిత బహుజన ఆత్మ కనిపిస్తుంది. మనం అనుకునే నాగరిక భాషలో కవిత్వం చెప్పాలనే నియమం ఆమెకి లేదు. మూలాలను గుర్తుచేసే కవిత్వం ఆమెది. గుండెల్ని కదిలించే వాక్యం ఆమెది. గంపెడు చీకట్లను చూపిస్తూనే, వెలుగు దారుల్లో నడిపిస్తుంది. కుల కవచ కుండలాలను నిలదీస్తుంది. అమ్మ చీర కొంగును అక్షరంగా ప్రకటించిన స్వరూప రాణికి వెలుతురు నాటే ధైర్యం ఉంది. ఊపిరి నింపే ఆదిమాగానం స్వరూపారాణి కవిత్వం. నిద్ర లేపే వేకువ పిట్టచప్పుడు ఆమె అక్షరాలకి ఉంది.

21వ శతాబ్దంలో ప్రపంచం వేగంగా కదులుతోంది. సాంకేతికత పరుగులు తీస్తోంది. ప్రపంచం మరీ చిన్నది అయిపోయింది. కానీ, మనుషులు వెనక్కి వెళ్తున్నారు. ఆలోచనల్లో అపసవ్యత ప్రవేశించింది. మరీ ముఖ్యంగా యువతరం ఆలోచనలు కురచవైపోయాయి. నమ్మకాల చుట్టూ తిరుగుతున్నాయి. మతాలను మనసులోకి ఎక్కించుకున్నారు. సనాతనం దారి తప్పింది. పాలకులకు మతం మత్తు మందయింది. అది అంతటా వ్యాపిస్తుంది. జనం చర్చిలో నిండిపోతున్నారు. మసీదుల్లో గుంపులు కడుతున్నారు. గుడి లోపల, బయట తిరుగుతున్నారు. భక్తి తీవ్రస్థాయిలో పెరిగింది. సంస్కారం, మానవత్వం విషయంలో మాత్రం వెనుకడుగే ఉంది. అన్నింటా ఒక నియంత్రణ నడుస్తోంది. సనాతనం కాపలా కాస్తోంది.ఒక చీకటి రుతువు వ్యాపిస్తోంది. తిండి మీద నిఘా, కట్టుకునే బట్ట మీద నిఘా, భక్తి మీద నిఘా, చదువు మీద నిఘా. అంతా రామమయం అంటూనే నిఘా మయంగా ఉంది. ఇలాంటివి అన్నీ స్వరూప రాణి గుండెల్లో అల్లకల్లోలం సృష్టిస్తున్న సమయంలో కవిత్వంగా రూపం మార్చుకున్నాయి. అంబేద్కర్ తాత్వికత, పూలే ఆలోచనలు, బుద్ధుని మార్గం ఆమె కవిత్వానికి నీడలుగా చెప్పవచ్చు.

చల్లపల్లి స్వరూపరాణి: స్వరూప రాణి మూడు కవిత్వ సంపుటాలని పరిశీలించి నప్పుడు ఆమె అజమాయిషీ లేని ఆకాశాన్ని కోరుతోంది, కాదుబీ ఆజ్ఞాపిస్తోంది అని స్పష్టంగా చెప్పవచ్చు. ఆమె స్వరంలో చెంచిత వినిపిస్తుంది, ఆమె కవితలో నల్ల చీమల కవాతు కనిపిస్తుంది. ఎవరైనా ఏం కోరుకుంటారు ఏమి ఆశిస్తారు పిడికెడు స్వేచ్ఛ, మనుషుల సమూహంలో ఏకత్వం, మనిషికి మనిషికి మధ్య వంతెనలు లేని కలయిక %౦% ఆమె కవిత్వం నిండా ఇదే ఎజెండా ఉంది. పునాది నుంచి మాట్లాడుతుంది. దళిత గొంతు కుల సవారి చేసే వాక్యం రాసింది. హృదయంలో ఆత్మాభిమానం, రక్తంలో ధిక్కారనాదం స్వరూపారాణికి పచ్చడితో పెట్టిన విద్య.

ఆమె కవిత్వంలో మూడు కోణాలు ఉన్నాయి. ఆమెది దళిత బహుజన స్త్రీ ముప్పేట ముడితో అల్లిక చేసిన కవిత్వం. సాఫీగా సాగిపోయే వాక్యాలు, శిల్పం మీద పట్టు, సువిశాలపు వాకిలి కోరుకునే విశాలమైన పరిధి, పొడిగింపబడుతున్న పరాధీనతను కత్తిరించే పదును ఆమె సొంతం. మంకెన పూవు కవితా సంపుటిలో 'ఊళ్లో వాళ్ళందరికీ మా నాన్న లోకువైతే ఆయనకి మా అమ్మ లోకువ' ఈ ఒక్క వాక్యం ద్వారా రెండు అస్తిత్వవాద ఉద్యమాల్ని చెప్పగలిగింది. తన మూడు కవితా సంపుటాల్లోనూ అమ్మని గొప్పగా ఆవిష్కరించింది. ఆమె కవిత్వంలో అప్పటినుంచి ఇప్పటివరకు సమకాలీన సంఘటనల మీద రాసినవన్నీ కూడా ఆమె వేదనతో పాటూ, తక్షణ స్పందనను, నిరసనను తెలియజేస్తాయి. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా ఆమె స్పందించారు. యుద్ధ వ్యతిరేకంగా నినదించారు. స్త్రీల అణచివేతను ప్రశ్నించారు. ఆహార నిషేధం మీద మాట్లాడారు. పసి పిల్లల మీద జరిగే అకృత్యాలు, దళితుల మీద జరిగే దాడులు, మైనారిటీల మీద జరిగే దాడులను నిలదీశారు. బెంగళూరులో ముస్కాన్ అనే యువత మీద జరిగిన దాడికి 'హిజాబ్ నా మ్యాగ్నాకార్టా' అంటూ శూలపు ముఖాలను హెచ్చరించారు. ఆదివాసిని బొడ్రాయిగా చిత్రీకరించారు. నేలకి తొలిచూపుల బిడ్డ అంటూ హత్తుకున్నారు. మనిషి రక్తం రుచి మరిగిన దేశభక్తిని గుర్తించమంటున్నారు. అధర్మం నాలుగు పాదాల మీద నిలబడి ఆవులిస్తుంది, నాలుగు కాళ్ల గొడ్డు దేశ పటం మీద అడ్డంగా పొణుకొని ఉంది ఇలాంటి వాక్యాలు ఆమె కవిత్వ శక్తిని నిరూపిస్తాయి. నల్లమల విధ్వంసాన్ని గానం చేస్తున్నారు. జీవం నిండిన నల్ల చలువ పందిరిగా నల్లమలను చెప్పడం ఆమెలోని కళాతత్వం కనిపిస్తుంది. అలాగే జాతర్లలోను, నాన్ననీ, తాతని, అమ్మని, హాస్టల్‌ని, మిత్రురాలని, పుస్తకాన్ని హృదయంలోకి తీసుకున్నారు. దేశ దేశాల నల్ల చీమలు, బొడ్రాయి, మామిడిపళ్ళ రక్తం, వెలి గిన్నె, చందమామను సిబ్బిరేకుతో పోల్చడం, అలగా జెండర్, జ్ఞాపకాల చూరు, బఫెలో నేషనలిజం,చెరువుని సహారా ఎడారిగా చెప్పడం, మాకు నీరంటే హెచ్‌టుఓ మాత్రమే కాదు, ఒక మహా ఉద్యమం మహద్ చెరువు పోరాటం ఇట్లాంటివన్నీ కవిత్వాభిమానులను ఆకట్టుకుంటాయి.

# ఫ్రీ మార్కెట్ అభూత కల్పన

## ఇబ్బడిముబ్బడి దిగుబడులతో నష్టాలు ఆంక్షలు విధించుకుంటేనే పురోగతి

న్యూఢిల్లీ: ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. యూరియా కొరతతో రైతులు ఎంతగా ఇబ్బందులు పడుతున్నారో చూస్తున్నాం. ఇదంతాదూరదృష్టి లోపంగానే చూడాలి. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజలంతా మళ్లీ ఉపాధి వదులకుని గ్రామాలకు తరలారని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. తెలంగాణలో ఇలాంటియూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణంకాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగామారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంట పండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు.

# అమ్మాయి చదువుకు రామన్ మెగసెసే!



ఎక్కడ పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం అన్నదానితో సంబంధం లేకుండా మనల్ని ఉన్నత స్థితిలో నిలిపే ఒకే ఒక్క సోపానం విద్య. అది ఉంటే చాలు మనలో ఎక్కడలేని ఆత్మవిశ్వాసం వస్తుంది, బతుకు మీద భరోసా లభిస్తుంది. ముఖ్యంగా తీవ్ర లింగవివక్షకు గురవుతున్న ఆడపిల్లల జీవితాల్లో ఇది ఎనలేని మార్పును తెస్తుంది. ఈ విషయాన్ని మనసారా నమ్మిన మనిషి దిల్లీకి చెందిన సఫీనా హుస్సేన్. 'ఎడ్యుకేట్ గర్ల్స్ ఎన్‌జీవో'ను స్థాపించి దాని ద్వారా భారత్‌లోని 20 లక్షల మందికిపైగా ఆడపిల్లలకు విద్యాసేవ చేశారు. అందుకుగాను ప్రఖ్యాత రామన్‌మెగసెసే పురస్కారం లభించిందా సంస్థకు. ఈ సందర్భంలో ఎన్‌జీవోతో పాటు, దాని వెనకున్న వ్యక్తుల గురించి కొన్ని విలువైన విశేషాలు..

ఒక దీపం మరో దీపాన్ని వెలిగించగలదన్న మాట ఎంత నిజమో, ఒక విద్యావంతుడు మరో విద్యావంతుడ్ని తీర్చిదిద్దగలడన్న మాటా అంతే సత్యం. అందుకే తాను శ్రమించి సంపాదించుకున్న చదువును పది మందికీ చేరువ చేసేందుకు పోరాటం చేయాలని నిశ్చయించుకుంది సఫీనా హుస్సేన్. దిల్లీలోని ఒక ఇరుకింట్లో నివసించేదామె కుటుంబం. ప్లస్‌టూ చదువు అయిపోయాక పెండ్లి చేద్దాం అని అనుకున్నారు ఇంట్లో వాళ్లు.

మూడు సంవత్సరాల పాటు ఆమె చదువుకు దూరం అయింది కూడా. కానీ, అదే సమయంలో బంధువు ఒకామె తనను చేరదీసింది. చదువు మీద ఎంతో మక్కువ ఉన్న సఫీనా ఆమె దన్నుతో ఏకంగా లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో చోటు దక్కించుకుంది. ప్రఖ్యాత విద్యాసంస్థ నుంచి పట్టా పుచ్చుకోవడంతో కార్పొరేట్ ఉద్యోగాలు వరుస కట్టాయి. కానీ, ఆమె మనసు అక్కడ స్థిమితంగా లేదు. భారత్‌కి తిరిగి వచ్చి తనలాంటి ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న ఆడపిల్లల చదువుకు అండగా ఉండాలని 2007లో ఎడ్యుకేట్ గర్ల్స్ స్వచ్ఛంద సంస్థను నెలకొల్పింది.

లక్షల మందికి బాసట: ఆడపిల్లల చదువును ప్రోత్సహించేలా స్వచ్ఛంద సంస్థ స్థాపించాలనుకున్నప్పుడు దేశంలోని ఏయే రాష్ట్రాల్లో అత్యధికంగా బడి మానేస్తున్న పిల్లలు ఉన్నారన్న సర్వే చేశారు సఫీనా. దాని ఆధారంగా రాజస్థాన్‌లోని పాలి జిల్లాలో తన అవసరం ఎక్కువగా ఉందని గ్రహించి అక్కడి గ్రామాల్లో పనిచేయడం ప్రారంభించారు. ప్రస్తుతం రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లోని 30,000 గ్రామాల్లో ఈ సంస్థ సేవలందిస్తున్నది. ప్రతి ఊరు లేదా ప్రాంతంలో 'టీమ్ బాలిక' పేరుతో వలంటీర్ల బృందాన్ని ఏర్పాటు చేస్తారు. వాళ్లు ప్రభుత్వం, ఇతర స్థానిక సంస్థలతో కలిసి పనిచేస్తూ ప్రతి ఇంటిలోనూ బడి ఈడు పిల్లల్ని గుర్తించి వాళ్ల ఇండ్లకు వెళ్లి మాట్లాడతారు. కుటుంబ సభ్యుల్లో స్ఫూర్తి నింపి సమస్యల్ని పరిష్కరించే ప్రయత్నం చేసి తిరిగి బడిలో చేరేలా కృషి చేస్తారు. సంస్థకు ఇలాంటి 23 వేల టీమ్‌లు ఉన్నాయి.

ఇప్పటి దాకా 20 లక్షల మందికి పైగా ఆడ పిల్లలు వీళ్ల ద్వారా బడిబాట పట్టారు. మధ్యలో చదువు ఆపేసిన పెద్ద వాళ్లతోనూ పది పరీక్షలు రాయించి, వృత్తి విద్యా కోర్సుల్లో చేర్పించి, చిన్న స్థాయి ఉద్యోగాలు వచ్చేలానూ చూస్తారు. ఇలా దాదాపు 24 లక్షల మందికి సాయం చేసింది ఎడ్యుకేట్ గర్ల్స్. 'చదువు ఎంతో మంది ఆడపిల్లల జీవితాల్లో అత్యుత్తమ మార్పుల్ని తెచ్చిందనీ, ఇలా తమ ద్వారా తిరిగి పుస్తకం పట్టుకునే వారి సంఖ్య కోటి దాటాలన్నదే లక్ష్యమనీ, తమ కృషికి మెగసెసే పురస్కారం లభించడం చెప్పలేనంత ఆనందాన్నిచ్చిందనీ' అంటున్నారు సఫీనా.

# మహిళా ఓటు బ్యాంక్ పై కన్ను

**రాజమండ్రి,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మహిళా ఓటు బ్యాంకు ఎప్పటినుంచో కీలకపాత్ర పోషిస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ దీనిపై పెద్ద ఎత్తున ఆధారపడింది. ఆ సమయంలో దాదాపు 40 శాతం ఓట్లు ఆ పార్టీకి వచ్చాయి. అధికారంలోకి రాకపోయినా 11 సీట్లు మాత్రమే గెలుచుకున్నప్పటికీ ఓటు శాతంలో మాత్రం గణనీయమైన స్థాయిని సాధించింది. ఈ ఓటింగ్‌లో మహిళల శాతం 26 పైగానే ఉందని పార్టీవర్గాలు చెప్పాయి. అందువల్ల మహిళలుతమకు పూ ర్తిగా అండగా ఉన్నారని, వారు నిజంగా "మహిళా పార్టీ" అనిపిం చుకున్నామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పలు మార్లు ప్రస్తావించారు. కానీ 2024 ఎన్నికల తర్వాత పరిస్థితులు మెల్లగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు ఇప్పుడు మహిళల ఓటు బ్యాంకును ఆకర్షించే దిశగా వ్యూ హాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ఎన్నికల ముందు వాగ్దానం చేసిన పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలను ఆయన ప్రవేశపెట్టారు. ఇప్పటికే "సూపర్ సిక్స్" కింద ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం, "తల్లికి వందనం" పథకాలను అమలు చేస్తున్నా రు. మరో రెండు ముఖ్యమైన పథకాలను మహిళలకు అంకితం చేయబోతున్నారని అధికార వర్గాల సమాచారం. అవి ఎన్టీఆర్ విద్యా లక్ష్మి, ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాలు. విద్యాలక్ష్మి పథకం కింద బాలికలు తమ చదువును ఉన్నత స్థాయికి కొనసాగించేందుకు సులభ వడ్డీ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఒక్కొక్కరికి లక్ష రూపాయల వరకు రుణం బ్యాంకుల ద్వారా అందించనున్నారు. వీటిని సులభమైన ఈఎంఐల రూపంలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లి చేసుకునే యువతులకు కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల రుణాన్ని అందజేయాలని నిర్ణయించారు.ఈ రెండు పథకాలు కూడా మధ్యతరగతి, పేద కుటుంబాల మహిళలకు ఉపయుక్తంగా మారుతాయని ప్రభుత్వం నమ్ముతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం ప్రకారం ఈ పథకాలు మహిళా ఓటు బ్యాంకును మరింత బలపరుస్తాయి. వైసీపీ ఇప్పటి వరకు మహిళా ఓటర్లను తమ అంకిత భావంతోనే నిలుపుకుంటామనుకుంది. కానీ కొత్తగా వస్తున్న సంక్షేమ పథకాల వల్ల ఆ వ్యూహం తప్పిపోతుందేమోనన్న ఆందోళన వారికి పెరుగుతోంది.అసలైన పరీక్ష మాత్రం రాబోయే ఎన్నికలలోనే ఉంటుంది. ఎవరికీ నష్టం కలిగిస్తాయో అనేది ఆ సమయానికే తేలుతుంది. కానీ ఇప్పటివరకైతే, మహిళల మద్దతు కోసం రెండు ప్రధాన పార్టీల మధ్య పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారినట్టే కనిపిస్తోంది.

# దేశంలోనే పెద్ద రైల్వేస్టేషన్..



**అమరావ,తెలంగాణ దిశ :**చంద్రబాబు సీఎంగా ఉంటే అంతే.. భారీ ప్రాజెక్టులు.. కొత్త కొత్త రంగాలు.. పరిశ్రమల, పెట్టుబడులు.. దీనికైతే కొదవ ఉండదు. విజనరీ అని అందుకే అంటారు. ముందుగానే ఆలోచించుకొని చంద్రబాబు చేస్తోన్న ఈ పనులు ఏపీ రూపురేఖలే మార్చబోతున్నాయి.ఇప్పటికే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ తో ఏఐ హబ్ ను ఏర్పాటు చేయబోతున్న చంద్రబాబు ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్ ను కేంద్రం సాయంతో ఏపీలో నెలకొల్పబో తుండడంతో మన అందరికీ గర్వకారణంగా మారింది..భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం రూపుదిద్దుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సమీపంలో దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర అభివృద్ధి దిశలో ఇది ఒక కీలకమైన మైలురాయిగా భావిస్తున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక రైల్వే స్టేషన్ డిజైన్ అమెరికాలోని న్యూయార్క్ గ్రాండ్ సెంట్రల్ టెర్మినల్, లండన్ సెయింట్ పాంక్రాస్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కేంద్రాల నమూనాలో రూపొందించబడుతోంది. ఎయిర్‌పోర్ట్ తరహాలో అత్యాధునిక టెర్మినల్స్, సౌకర్యాలతో స్థాపించనున్న ఈ స్టేషన్ సుమారు 1,500 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడనుంది. మొత్తం 24 ప్లాట్‌ఫామ్స్, 4 టెర్మినల్స్ ఉండగా, రోజుకు దాదాపు 3 లక్షల ప్రయాణికులు ఈ స్టేషన్ ద్వారా రాకపోకలు సాగించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2,245 కోట్లు కేటాయించింది. రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణలో భాగంగా 57 కిలోమీటర్ల బ్రాడ్ గేజ్ లైన్, అలాగే 3.2 కిలోమీటర్ల మేర కృష్ణా నదిపై కొత్త బ్రిడ్జ్ నిర్మాణం ప్రణాళికలో ఉంది. చెన్నై, కోల్కతా, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన మెట్రో నగరాలతో నేరుగా రైల్వే లింకులు ఏర్పాటు చేయడం ద్వారా అమరా వతి దేశవ్యాప్తంగా కీలక ట్రాన్సిట్ హబ్‌గా ఎదగనుంది.రాజధాని ప్రాంతంలో ఏర్పడనున్న ఈ ప్రాజెక్టు 2-3 సంవత్సరాల్లో పూర్తి కానుంది. ఈ కొత్త రైల్వే స్టేషన్ ప్రాంతీయ రవాణా, వ్యాపార వృద్ధి, ఉపాధి అవకాశాలకు గణనీయమైన ఉత్సాహాన్ని అందిస్తుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల ఏర్పాటు ద్వారా అమరావతి నగరం దేశంలోని ఆధునిక రైల్వే నెట్‌వర్క్‌లో ఒక కీలక కేంద్రంగా రూపుదిద్దుకోనుందనే విశ్లేషణ నిపుణులది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టు, సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన "విశ్వ స్థాయి నగరం అమరావతి" స్వప్నానికి కొత్త ఊపు తీసుకురానుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది ఒక చారిత్రాత్మక మౌలిక సదుపాయాల బహుమతిగా నిలిచిపోనుంది.

# ఏపీకి గేమ్ ఛేంజర్.. ఏఐ హబ్

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :**నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం మరో సారి జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. ఢిల్లీలో జరిగిన "భారత్ ఏఐ శక్తి" కార్యక్రమంలో ఆయనకు లభించిన గౌరవం, ప్రశంసలు.. గూగుల్-రైడెన్ ఒప్పందం ద్వారా విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ స్థాపన..ఇవన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక మలుపును సూచిస్తున్నాయి.ఐటీ రంగంలో చంద్రబాబు నాయుడుకు న్న దూరదృష్టి మరోసారి నిరూపితమైంది. గతంలో హైదరాబాద్‌ను ఐటీ రాజధానిగా తీర్చిదిద్దిన ఆయన, ఇప్పుడు విశాఖపట్నాన్ని ఏఐ రాజధానిగా మలచే దిశగా బలమైన అడుగులు వేశారు.మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడంలో చూపిన అసాధారణమైన దార్శని కత, ఇప్పుడు గూగుల్ ఏఐ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడం లో స్పష్టంగా ప్రతిఫలించింది.ఏఐ హబ్: ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ, డేటా సెంటర్లఅభివృద్ధికి బలమైనపునాది పడు తోంది."భారత్ ఏఐ శక్తి" కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్‌లు చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించ డం, ఆయనకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును ఇచ్చింది. ఢిల్లీ వేదిక చంద్రబాబుకు ఒక కీర్తి పీఠంగా మారింది. తెలుగు నేతకు జాతీయ స్థాయిలో లభించిన ఈ అరుదైన గౌరవం, ఆయన అనుభవానికి, విజన్‌కు నిదర్శనం. దేశ భవిష్యత్తు కోసం సాంకేతిక రంగంలో ఆయనకున్న విజన్ మరియు నిబద్ధతను కేంద్ర మంత్రులు కొనియాడారు.నారా లోకేష్ వ్యాఖ్యల ప్రకారం, విశాఖలో స్థాపించబోయే ఈ ఏఐ హబ్ ద్వారా రాష్ట్రానికి బృహత్తర ప్రయోజనాలు చేకూరనున్నాయి. వేల సంఖ్యలో కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి, ముఖ్యంగా యువతకు. ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు.. సాంకేతిక అభివృద్ధికి రాష్ట్రం కేంద్రంగా మారుతుంది. రాష్ట్రంలోని యువతకు ప్రపంచ స్థాయిప్రమాణాలతో కూడినఅవకాశాలు లభించ నున్నాయి.ఇది రాష్ట్ర భవిష్యత్తుకుబలమైన బాట.ఈ ఒప్పందం చంద్ర బాబునాయకత్వాన్ని తిరిగి జాతీయచర్చకు తీసుకురావడమే కాకుండా, రాష్ట్రానికి పెట్టుబడులు..అభివృద్ధిని ఆకర్షించడంలోకీలకపాత్ర పోషిస్తు ంది. రాజకీయంగా ఆయనకు మళ్లీ జాతీయ స్థాయిలో ప్రాధాన్యతను కలిగించే ఘట్టంగా ఇది నిలుస్తోంది.చంద్రబా బు నాయుడు భవిష్య త్తును ఆలోచించే నేతగా మరోసారి నిరూపించుకున్నారు. విశాఖలో ఏఐ హబ్ స్థాపన మరియు ఢిల్లీ వేదికపై ఆయనకు లభించిన 'కింగ్ సైజ్' ఎలివేషన్? ఇవన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్‌ను దేశ సాంకేతిక పటంలో గేమ్ చేంజర్‌గా మార్చే దిశగా సాగుతున్నాయి.

# సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

## - ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్

**పెద్దపల్లి,తెలంగాణ దిశ :**యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకుంది. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎలాంటి వేతనం లేకుండా స్వచ్ఛందం గా సేవలందిస్తున్న నలుగురు వాలంటీర్లకు గౌరవ వేతనం అందించే కార్యక్రమం గురువా రం నిర్వహించారు. వారి అంకితభావాన్ని గుర్తించిన ట్రస్ట్ ఒక్కొక్కరికి రూ.4,500 చొప్పున మొత్తం రూ.18వేల ఆర్థిక సహాయం అందించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ హాజరయ్యారు. వాలంటీర్ల సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంద ర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడు తూ ప్రజా సేవలో వాలంటీర్లు చూపుతున్న అంకితభావం నిజంగా ప్రశంసనీయ మని కొనియాడా రు. సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న వారికి తోడుగా నిలబడడం మనందరి బాధ్యత అన్నారు. వారి సేవలకు ప్రోత్సాహం గానే ఈ చిన్న సహాయాన్ని అందిం చామని పేర్కొన్నారు. భవి ష్యత్తులో కూడా సేవా కార్య క్రమాలను మరింత విస్తృతం గా, ముఖ్యంగా ఆరోగ్య, విద్యా రంగాల్లో కొనసాగించే సంక ల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



సహకరించి న గంట రాములు యాదవ్, మేకల మల్లేశం యాదవ్ తో పాటు సందనవేని రాజేందర్ యాదవ్, గొడుగు రాజకుమార్ యాదవ్ లకు ట్రస్ట్ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,ట్రస్టీలు బత్తిని లక్ష్మణ్ యాదవ్,మేకల కొమురయ్య యాదవ్, మల్లె త్తుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## కారును ట్రక్కు ఢీకొనడంతో మంటలు మంటల్లో నలుగురు సజీవ దహనం




జయపుర: రాజస్థాన్‌లో బార్మర్ జిల్లాలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్కార్పియో కారు ఓ ట్రక్కు ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి.. కారులో ఉ న్న నలుగురు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అతన్ని స్థానికులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడమలానీ తహసీల్‌లోని డాబర్ గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు పని నిమిత్తం సింధారీకి వెళ్లారు. పని ముగించుకుని అర్ధరాత్రి దాటాక తమ స్కార్పియో వాహనంలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. వారి గమ్యస్థానానికి ఇంకా 30కిలోమీటర్ల దూరంలో ఉండగా, సింధారీ పోలీస్ స్టేషన్ పరిధి లోని సదా గ్రామ సమీపంలో మెగా హైవేపై ఎదురుగా వస్తున్న ఓ ట్రైలర్‌ను వారి కారు బలంగా ఢకొ?ట్టింది. ప్రమాదం జరిగిన తీరు ఎంత తీవ్రంగా ఉందంటే, ఢకొ?న్న వెంటనే కారులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో లోపల ఉన్నవారు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. ఈ ఘటనలో మోహన్ సింగ్ (35),శంభు సింగ్ (20), పంచారామ్ (22), ప్రకాశ్ (28) అనేనలుగురు యువకులు తీవ్రమైన గాయాలతో అక్కడికక్కడే మం టల్లో కాలిపోయి మరణించారు. కారు నడుపుతున్న దిలీప్ సింగ్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# సాదా బైనామా ప్రక్రియ వేగవంతం



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో తెల్లకాగితాలపై జరిగిన భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. 2014కు ముందు జరిగిన ఒప్పందాలకు అధికారిక గుర్తింపు లభించనుంది. అయితే పూర్తి ఆధారాలు లేకపోవడం, విక్రేతల అభ్యంతరాలు, ధరల డిమాండ్ వంటి సవాళ్లను రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో తెల్లకాగితాలపై ( సాదాబైనామా ) జరిగిన భూ కొనుగోళ్లను క్రమబద్ధీకరించే ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. దశాబ్దాలుగా పెద్దల సమక్షంలో కొనుగోలు చేసిన భూములకు అధికారిక గుర్తింపు లభిస్తుం డటంతో లక్షలాది మంది రైతులు, వారి కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అయితే సుదీర్ఘ కాలం క్రితం జరిగిన ఈ లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి ఆధారాలు చూపడంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళు ఇప్పుడు రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి విచారణను అత్యంత కీలకంగా మార్చాయి.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల ఎకరాలకు సాదాబైనామా ఒప్పందాలు జరిగినట్లు అంచనా. ప్రభుత్వం 2020 అక్టోబరు నుంచి నవంబరు వరకు దరఖాస్తులను స్వీకరించగా.. 8.90 లక్షల అర్జీలు వచ్చాయి. అదే ఏడాది ఆర్వోఆ ర్-1971 చట్టం రద్దు కావడంతో న్యాయ వివాదం కారణంగా దరఖాస్తుల పరిశీలన నిలిచిపోయింది. ఈ ఏడాది ఆగస్టులో హైకోర్టు దరఖాస్తుల పరిశీలనకు, క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వడంతో ఈ ప్రక్రియకు మోక్షం లభించింది.ప్రస్తుతం ఆర్వోఆర్ 2025 చట్టం ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియ జరుగుతోంది. దీని ప్రకారం, 2014 జూన్ 2వ తేదీకి ముందు తెల్లకాగితాలపై జరిగిన ఒప్పందాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. భూ భారతి చట్టం సెక్షన్-6 ప్రకారం సాదాబైనామా క్రమబద్ధీకరణ అధికారాలు ఆర్డీవోకు కల్పించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి దస్త్రాన్ని ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అర్హత ఉన్న వారికి క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తారు. ఇందులో భాగంగా, కొనుగోలుదారులకు, విక్రయదారులకు నోటీసులు జారీ చేస్తున్నారు.చాలామంది రైతుల వద్ద ఒప్పంద పత్రం మినహా ఇతర పహాణీలు లేదా శిస్తు రసీదులు వంటి పక్కా ఆధారాలు లేవు. 2016 తర్వాత జిల్లాల్లో జమాబందీ నిలిచిపోవడంతో పహాణీల్లోనూ సరైన సమాచారం అందుబాటులో లేకుండా పోయింది. చాలాచోట్ల భూములు కొనుగోలుదారుల ఆధీనంలో ఉన్నా, రెవెన్యూ రికార్డుల్లో మాత్రం విక్రయించిన యజమానుల పేర్లే కొనసాగుతున్నాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో ఈ యజమానులు ఇప్పుడు క్రమబద్ధీకరణకు అభ్యంతరం చెబుతున్నారు.

కొనుగోలు జరిగిన తర్వాత యజమానులు చనిపోయిన కేసుల్లో, వారి కుటుంబ సభ్యులు భూముల క్రమబద్ధీకరణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. రికార్డుల్లో యజమానులుగా ఉన్న వ్యక్తులు క్రమబద్ధీకరణకు సహకరించడానికి ఎకరాకు కొంత ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో, రెవెన్యూ అధికారులు సాక్షుల వాంగ్మూలం తీసుకోవడం, క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించడంపైనే ఆధారపడి ఉన్నారు.

# చిచ్చు పెడుతున్నాడని.. పొగ బెట్టారు!

**వరంగల్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరినట్లు కనిపిస్తోంది. నిన్న మేడారం అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్వహించిన సమీక్ష సమావేశానికి సురేఖ హాజరు కాలేదు. అంతకుముందు అభివృద్ధి పనులకు సంబంధించి తను చెప్పిన వారికి కేటాయింపు జరగడంలేదని సురేఖ అంతర్గతంగా వ్యాఖ్యానించినట్టు మీడియాలో వార్తలు ప్రసారమయ్యాయి. దీనికి తోడు కొండా దంపతులు ఈ వ్యవహారంపై అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగ ప్రవేశం చేశారని.. కొండా దంపతులతో సీరియస్ గా మాట్లాడారని ప్రచారం కూడా జరిగింది. గులాబీ పార్టీకి చెందిన మీడియా ఈ వార్తలకు విరితమైన ప్రయారిటీ ఇచ్చింది. ఇవన్నీ నిజం కాదని.. ఊహాగానాలు మాత్రమేనని కొండా క్యాంప్ పేర్కొంది.ఇదంతా జరుగుతుండగానే కొండా సురేఖకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. సురేఖ ప్రైవేట్ ఓ ఎస్ డి సుమంత్ ను ఆ పదవి నుంచి తొలగించింది. సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ, అటవీ శాఖలో డిప్యూటేషన్లు, బదిలీలు మొత్తం సుమంత్ చెప్పినట్టే జరుగుతున్నాయని తెలుస్తోంది.

దీనికి సంబంధించి కూడా కొన్ని ఆరోపణలు వినిపించాయి. సుమంత్ ఏకంగా ఐఏఎస్ స్థాయి వ్యక్తులకు ఆర్డర్లు వేసేంతగా ఎదిగారని ఆరోపణలు వినిపించాయి. పాలనాపరమైన వ్యవహారాలలో సుమంత్ కలగచేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇంటలిజెన్స్ ద్వారా నివేదిక తెప్పించుకొని సుమంత్ ను పక్కన పెట్టారు.సుమంత్ ను పీసీబీ టెర్మినేట్ చేసేది. దేవాదాయ, అటవీ శాఖలలో తన స్థానాన్ని ఆయన దుర్వినియోగం చేసినట్టు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా మేడారం అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న పనుల విషయంలో సురేఖ, శ్రీనివాస రెడ్డికి మధ్య విభేదాలు ఏర్పడేందుకు కారణం అతడేనని తేలింది. సరిగ్గా 2023లో డిసెంబర్ నెలలో సుమంత్ ఓ ఎస్ డి గా నియమితులయ్యారు. ఆయన కాంట్రాక్ట్ ను 2025 వరకు పొడగించారు. తనకు ఉన్న అధికారాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు.. తెర వెనుక ఇతర వ్యవహారాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అతనిపై వేటువేసింది.

సుమంత్ ను తక్షణమే విధుల నుంచి తప్పుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అటవీ శాఖలో సుమంత్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో.. ఆ శాఖలో పనిచేస్తున్న ఉన్నత సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. చివరికి ఆ శాఖలో పనిచేస్తున్న పెద్ద పెద్ద స్థాయి అధికారులకు కూడా సుమంత్ ఆదేశాలు ఇచ్చేంతగా ఎదిగిన నేపథ్యంలో.. వారంతా కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. అందువల్లే సుమంత్ మీద ప్రభుత్వం వేటు వేసినట్టు సమాచారం. అయితే సుమంత్ ను తొలగించిన నేపథ్యంలో కొండ సురేఖ ఇంతవరకు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. మరి దీనిపై ఆమె ఏ విధంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# కులగణన సర్వేకు నారాయణమూర్తి దంపతులు దూరం

## ఎలాంటి సర్వేతో తమవద్దకు రావద్దని తెలిపినట్లు సమాచారం

బెంగళూరు: కర్ణాటక ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వేకు దూరంగా ఉండాలని, అందులో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు స్పష్టం చేసినట్లు సమాచారం. సర్వేలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. అయితే, ఈ సర్వే లో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి దంపతులు చెప్పినట్లు తెలుస్తోంది. తాము వెనకబడిన వర్గానికి చెందిన వ్యక్తులం కాదని వారు అధికారులతో తెలిపినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. సామాజిక, ఆర్థిక గణనలో భాగంగా బెంగళూరు లోని జయానగర్‌లోని నారాయణమూర్తి నివాసానికి ఇటీవల సిబ్బంది వెళ్లారు. అయితే తమ వివరాలు చెప్పేందుకు నారాయణ మూర్తి, ఆయన సతీమణి, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి నిరాకరిం చినట్లు తెలుస్తోంది. మా నివాసంలో ఎలాంటి సర్వే నిర్వహించొద్దు. మేం వెనకబడిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులం కాదు. అందువల్ల ఈ సర్వేలో పాల్గొనాల్సిన అవసరం లేదని వారు చెప్పారని తెలుస్తోంది. ఇదే విషయాన్ని వారు సర్వే పత్రంపై రాసి సంతకాలు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి.

తమ ఇంట్లో ఈ సర్వే చేయడం వల్ల ప్రభుత్వానికి ఏ ఉపయోగం ఉండబోదని పేర్కొంటూ నారాయణమూర్తి దంపతులు స్వీయ ధ్రువీకరణ పత్రాలను కూడా సమర్పించినట్లు సమాచారం. కాగా.. ఈ పరిణామాలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. సర్వేలో పాల్గొనాలని తాము ఎవరినీ బలవంతం చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇది పూర్తిగా స్వచ్ఛందంగా చేపడుతున్న గణన అని స్పష్టంచేశారు. సెప్టెంబరు 22 నుంచి రాష్ట్రంలో ఈ సర్వే జరుగుతోంది.

# రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం

## దుండగుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

గుంటూరు : రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం చేసిన నిందితుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల క్రితం గుంటూరు స్టేషన్‌కు చేరుకున్న సంత్రగాచి స్పెషల్ రైలులోని మహిళా బోగీలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసు లు.. సీసీ కెమెరాల సాయంతో నిందితుడిని గుర్తించారు. తెనాలి స్టేషన్‌లో గుంటూరు రైల్వే పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. ఓ మహిళ సోమవారం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో సంత్రగాచి స్పెషల్ రైలు మహిళా బోగీలో ఎక్కారు. గుంటూరు వచ్చేసరికి ఆ భోగిలో ప్రయాణికులు ఎవరూ లేరు.

ఆమె మాత్రమే మిగిలారు. రన్నింగ్ ట్రైన్‌లో మహిళ భోగికి ప్రవేశిం చాడు. కొద్దిసేపటికే తలుపు మూసివేసి ఆమెను కత్తితో బెదిరించాడు. ఆమె వద్ద ఉన్న రూ.5,600, సెల్‌ఫోన్, హ్యాండ్‌బ్యాగును లాక్కొని దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. పెదకూరపాడులో ఫలకనామ ఎక్స్‌ప్రెస్ క్రాసింగ్ కోసం రైలును నిలిపివేశారు. అదే అదునుగా



పెదకూరపాడు రైల్వే స్టేషన్ దిగి పారిపోయాడు. రైలు చర్లపల్లి స్టేషన్‌కు చేరుకున్న అనంతరం బాధితురాలు సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నడికుడి జీఆర్పీ పోలీసులకు బదిలీ చేశారు దీంతో రంగంలోకి దగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడుని పట్టుకున్నారు.

# సినిమా..

## వెట్రిమారన్ తెలుగు సామ్రాజ్యం

### ఎన్టీఆర్ వాయిస్‌తో ప్రోమో విడుదల



తమిళ దర్శకులలో వెట్రిమారన్ ది ఓ ప్రత్యేక శైలి. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి, వారి సమస్యలను తెరకెక్కించడంలో వెట్రిమారన్ దిట్ట. అంతేకాదు... వేరే దర్శకులతోనూ ఇలాంటి కథలనే సినిమాలుగా నిర్మించిన వ్యక్తి వెట్రిమారన్. తెలుగులోని స్టార్ దర్శకులతో సినిమాలు చేయాలని ఆయన కొంతకాలంగా అనుకుంటున్నారు. కానీ ఏ ప్రాజెక్ట్ కూడా సెట్ కావడం లేదు. ఎన్టీఆర్ తోనూ వెట్రిమారన్ సినిమా చేస్తే బాగుంటుందని భావిస్తున్న అభిమానులు చాలా మందే ఉన్నారు. ఆ మధ్య సూర్య హీరోగా వెట్రిమారన్ ఓ సినిమా చేస్తాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ మూవీ అనివార్య కారణాలతో ఆగిపోవడం తో ఇప్పుడు శింబుతో 'అరసన్' మూవీని చేస్తున్నాడు వెట్రిమారన్. ఈ సినిమా తెలుగు వర్షన్ కు ఎన్టీఆర్ సైతం తన గొంతుతో చేయూతనివ్వబోతున్నాడు. శిలంబరసన్, వెట్రిమారన్ కాంబోలో తెరకెక్కుతున్న 'అరసన్'ను తెలుగులో 'సామ్రాజ్యం' పేరుతో డబ్ చేస్తున్నారు. దీని ప్రోమో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ వాయిస్ ఓవర్‌తో రాబోతోంది. ఈ మధ్య ఎన్టీఆర్ 'కింగ్ డమ్' మూవీకి వా యిస్ ఓవర్ అందించాడు. ఆ సినిమాను హిందీలో 'సామ్రాజ్య' పేరుతో డబ్ చేశారు.

ఇప్పుడు 'అరసన్' మూవీని తెలుగులో 'సామ్రాజ్యం'గా డబ్ చేయడం, దాని ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. మొత్తానికి 'సామ్రాజ్యం' అనే టైటిల్ కు ఎన్టీఆర్ కు ఏదో అవినాభావ సంబంధం ఉన్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాను సీనియర్ నిర్మాత థాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ కు, హీరో శింబుకు మధ్య కూడా మంచి అనుబంధం ఉంది. బేసికల్ గా మంచి సింగర్ అయిన శింబు తెలుగు సినిమాల్లో కొన్ని పాటలు పాడాడు. అందులో ఎన్టీఆర్ 'బాద్ షా' మూవీ కూడా ఒకటి. ఇటు దర్శకుడు, అటు కథానాయకుడు ఇద్దరితో ఉన్న అనుబంధం కారణంగా 'సామ్రాజ్యం' ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇచ్చాడని అంటున్నారు.

## 'వేదం 2'పై డైరెక్టర్ క్రిష్ కీలక వ్యాఖ్యలు..!



2010లో డైరెక్టర్ క్రిష్ తెరకెక్కించిన క్లాసిక్ ఫిల్మ్ 'వేదం' ప్రేక్షకుల మనసుల్లో ఎంతగా నిలిచిపోయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అల్లు అర్జున్, మంచు మనోజ్, అనుష్క లు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి అప్పట్లో మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినా, కాలక్రమంలో అది ఒక కల్ట్ క్లాసిక్‌గా మారింది. ఈ సినిమాలోని పాత్రలు హీరోల కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయి. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాదని అందరూ భావించారు. ఎందుకంటే సినిమా క్లైమాక్స్‌లో బన్ని (కబీర్) మరియు మనోజ్ (విజయ్) పాత్రలు మరణిస్తాయి. కానీ తాజాగా, డైరెక్టర్ క్రిష్ ఇచ్చిన ఇంటర్వ్యూలో వేదం 2 గురించి ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. అనుష్క ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఘాటి సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ మీడియా ఇంటర్వ్యూలో క్రిష్ మాట్లాడుతూ.. "వేదం క్లైమాక్స్‌లో అనుష్క ట్రైన్ ఎక్కుతుంది. బయట వర్షం పడుతుంది. జీవితం మీద ఆశ ఉంది అన్నట్టు ముగింపు ఉంటుంది. అయితే అప్పుడే సరోజ పాత్రకి సీక్వెల్ ప్లాన్ చేయాలని అనుకున్నాను. తిలక్ గారు రాసిన 'ఊరి చివర ఇల్లు' అనే నవలలో 'రమ' అనే వేశ్య పాత్ర నన్ను చాలా ఆకట్టుకుంది. దాన్ని ప్రేరణగా తీసుకుని, సరోజ పాత్ర ఆధారంగా ఓ గొప్ప లవ్ స్టోరీ రాసాను. అనుష్కకు కథ చెప్పగానే ఆమె చాలా ఇష్టపడింది. అప్పటి నుంచి ఎప్పుడూ అడుగుతుంటుంది – 'సరోజ సినిమా ఎప్పుడు?' అని. కానీ దానికి సరైన సమయం కావాలి." క్రిష్ వ్యాఖ్యల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది – ఈసారి 'వేదం 2' ఒక డైరెక్ట్ సీక్వెల్ కాకపోయినా, అనుష్క పోషించిన "సరోజ" పాత్ర ఆధారంగా కొత్త కథగా తెరకెక్కనుంది. అదే 'సరోజ' అనే టైటిల్‌తో వచ్చే అవకాశం ఎక్కువ. ఈ సినిమాలో అనుష్క మళ్లీ వేశ్య పాత్రలో నటిస్తుండగా, కథ మొత్తం ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా మలచబడనుందన్న విషయం కూడా ఆయన చెప్పిన మాటల ద్వారా తెలుస్తోంది. ఇప్పుడు అసలైన ప్రశ్న.. ఈ సరోజ కథ ఎప్పుడు తెరపైకి వస్తుంది? అనేది.

## 'అమ్మ మరణం కొందరికి ఎంటర్‌టైన్‌మెంట్ అయ్యింది..




బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ తన తల్లి, దివంగత నటి శ్రీదేవి మృతిని గుర్తు చేసుకుంటూ చేసిన భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేసింది. ఒక ఇంటర్వ్యూలో జాన్వీ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా ఆమె తన కుటుం బం ఎదుర్కొన్న బాధలు, అవమానాలను ఇంటర్వ్యూలో వివరిచారు. 'ఒకానొక సమయంలో మా కుటుంబ సభ్యలను మనుషుల్లా కూడా చూడలేదు. మమ్మల్ని ఏదోలా చూశారు. కొందరు మా మీద బురద జల్లాలని ప్రయతించారు. ఎవరూ సానుభూతి చూపలేదు' అని ఆవేదన వ్యక్తం చేసింది. శ్రీదేవి 2018లో దుబాయిలో చనిపోయిన విషయం తెలిసిందే. అదే సమయంలో జాన్వీ తన తొలి సినిమా 'ధడక్'కి సిద్ధమవుతోంది. తల్లి మరణవార్త ఇంకా తానూ మానసికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న సమయంలో సినిమా ప్రమోషన్స్, మీడియా ఈవెంట్లకు హాజరుకావాల్సి రావడం తనపై తీవ్రమైన ఒత్తిడిని తెచ్చిందని జాన్వీ ఆవేదన వ్యక్తం చేసింది. 'అమ్మ మరణం నాకు వ్యక్తిగతంగా ఎంతటి కోపం, బాధ కలిగించిందో.. కొంతమందికి అది ఒక గాసిప్ అయింది. ఓ ఎంటర్‌టైన్‌మెంట్ అయింది.

## ఆలియా, దీపికా లిస్ట్ లోకి కియారా కూడా..!



అమ్మతనం లైఫ్ మొత్తాన్ని మార్చేస్తుంది. అప్పటివరకు ఒకలా ఉంటే ఓ బిడ్డకు జన్మనిచ్చి తల్లిగా మారాక తమ జీవితం మొత్తం మారిపోతుంది. ప్రతీ విషయాన్ని చాలా క్షుణ్ణంగా ఆలోచించి, ఎంతో జాగ్రత్తలుగా నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారు. సెలబ్రిటీలు కూడా అందుకు అతీతులు కాదు. ఈ విషయాన్ని ఇప్పటికే పలువురు స్టార్ హీరోయిన్లు బహిరంగంగా వెల్లడించిన విషయం తెలిసిందే. కూతురు పుట్టాక చాలా మార్పులొచ్చాయని ఆలియా భట్ చెప్తే, కూతురు పుట్టిందనే కారణంతో పర్సనల్ లైఫ్ కు మరింత టైమ్ కేటాయించాలని దీపికా పడుకొణె ఆలోచించి, తన కూతురు కోసం సినిమాల ఎంపిక విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ లిస్ట్ లోకి బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కూడా వచ్చింది. మాకొద్దు బాబోయ్ కియారా అద్వానీ- సిద్దార్థ్ మల్హోత్రా జులైలో ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మదర్‌హుడ్ ను ఎంజాయ్ చేస్తున్న కియారా కూతురు పుట్టాక తన జీవితమే మారిపోయినట్టు రీసెంట్ గా ఓ పోస్ట్ చేశారు. కూతురితో ఎంతో విలువైన సమయాన్ని గడుపుతున్న కియారా తన కూతురి గురించి చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. నేను నీ డైపర్లు మారుస్తున్నాను. నువ్వేమో నా ప్రపంచాన్నే మార్చేశావ్.. ఈ డీల్ చాలా బావుందంటూ ఓ కొటేషన్ ఉన్న ఫోటోని తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేయడమే కాకుండా హ్యాండ్స్ తో హార్ట్ సింబల్, కళ్లలో నీళ్లు తిరిగే ఎమోజీలను షేర్ చేశారు. షేర్షా సినిమా టైమ్ లో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాతో ఏర్పడిన పరిచయం ఆ తర్వాత ప్రేమగా మారగా 2023లో వీరిద్దరూ పెళ్లితో ఒక్కటయ్యారు. పెళ్లైన రెండేళ్లకి రీసెంట్ గా వారికి ఓ పాప పుట్టింది. సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం కూతురితో బిజీగా ఉన్న కియారా నటించిన వార్2 సినిమా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమాలో హృతిక్ కు జోడీగా కియారా నటించారు. దీంతో పాటూ యష్ హీరోగా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమాలో కూడా కియారా నటిస్తున్నారు. సిద్ధార్థ్ మల్హోత్రా నటించిన పరమ్ సుందరి ఆగస్ట్ 29న రిలీజ్ కానుంది.

## రష్మిక మరో బిగ్ స్టెప్..



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న కెరీర్ లో ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకుపోతుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. వరుస సినిమాల్లో నటిస్తున్న అమ్మడు.. అదే సమయంలో హిట్స్ కూడా అలాగే అందుకుంటోంది. బ్లాక్ బస్టర్ సినిమాలతో అందరినీ మెప్పిస్తున్న రష్మిక.. మరిన్ని సినిమాల్లో ఛాన్స్ లు సొంతం చేసుకుని సత్తా చాటుతోంది. మొత్తానికి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా బిజీగా ఉన్న ఆమె.. షూటింగ్స్ తో తీరిక లేకుండా గడుపుతుందనే చెప్పాలి. ఇప్పుడు సౌత్ టు నార్త్.. అనేక ఆఫర్స్ ఆమె చేతిలోనే ఉన్నాయి. అలా తక్కువ టైమ్ లో ఎక్కువ డబ్బులు సంపాదిస్తున్నట్లే ఉంది. అదే సమయంలో ఇప్పుడు రష్మిక మందన్న వ్యాపార రంగంలోకి అడుగుపెట్టింది. ఆ విషయాన్ని ఆమెనే చెబుతూ పోస్ట్ చేసిన వీడియోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తొలుత ఓ వీడియో షేర్ చేస్తూ.. "నేను చివరకు దీన్ని రికార్డ్ చేస్తున్నానని నేను నమ్మలేకపోతున్నాను. మీకు ఇప్పటికే తెలిసినట్లుగా, నేను నా హృదయానికి చాలా దగ్గరగా ఉన్న దానిపై పని చేస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చింది. "మీరు దానిని అనుభవిస్తారని నేను ఆశిస్తున్నాను, మీరు దానినిఇష్టపడతారని నేను ఆశిస్తున్నాను.దానినిమీతో పంచుకోవడానికి వేచి ఉండలేను. చాలా చాలా చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఆందోళనగా ఉన్నాను. కృతజ్ఞతతో ఉన్నాను" అని చెప్పిన రష్మిక.. ఆ తర్వాత తన తల్లితో జరిగిన సంభాషణ వీడియోను పోస్ట్ చేసింది. అందులో రష్మిక "నేను ఇప్పుడు చాలాముఖ్యమైన షూట్‌కువెళ్తున్నాను. మీరు చెప్పిన వ్యాపారాన్ని నేను ప్రారంభిస్తాను" అని తల్లితో చెప్పగా.. ఆమె బెస్ట్ విషెస్ చెబుతారు. అయితే రష్మిక ఏ బిజినెస్ స్టార్ట్ చేయనుందో వెల్లడించలేదు. ప్రస్తుతం ఆమెకు సోషల్ మీడియాలో బెస్ట్ విషెస్ వెల్లువెత్తుతున్నాయి. బిజినెస్ లో కూడా సక్సెస్ అవ్వాలని అంతా కోరుకుంటున్నారు. కాగా, ఇప్పటికే అనేక మంది స్టార్ హీరోయిన్స్..సొంత ఫ్యాషన్ బ్రాండ్‌ను స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే. తమ బిజినెస్ తో రాణిస్తున్నారు. ఇప్పుడు రష్మిక కూడా వారి బాటలోనే వెళ్తున్నారని తెలుస్తోంది.

## బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో..



టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో పెద్ది సినిమా చేస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది.కాగా పెద్ది సెట్స్‌పై ఉండగానే రాంచరణ్ నయా ప్లాన్‌కు సంబ ంధించిన న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇంతకీ విషయమేంటంటే రాంచరణ్ ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్లాన్ చేసుకున్నాడట. ఇందులో భాగంగానే కేజీఎఫ్, సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశాలు న్నాయని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లాంచ్ కంటే ముందు రాంచరణ్ చేతిలో చాలా సమయం ఉండనుండగా.. ఈ టైంలో పలువురు పాపులర్ డైరెక్టర్లతో కథా చర్చలు జరుపాలని నిర్ణయించుకున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అన్నీ అనుకున్నట్టు కుదిరితే రాంచరణ్ మరికొన్ని రోజుల్లో తన కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన కూడా చేయబోతున్నాడని జోరుగా టాక్ నడుస్తోంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215